

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 117 | సోమవారం 27 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3

## సీఎం, పవన్‌పై పోస్టుల కేసు.. రెండో రోజూ విచారణకు హాజరైన భార్గవరెడ్డి



# రేపటి నుంచి పెంచలకోన బ్రహ్మోత్సవాలు...

**పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం**

**సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల**

**ఈనెల 27 నుంచి మే 3 వరకు జరగనున్న ఉత్సవాలు**

**ముఖ్యమంత్రికి స్వామివారి ప్రసాదాన్ని, ఆశీర్వచనం అందించిన అర్చకులు**

**ఉత్సవాల ఏర్పాట్లపై ఆరా తీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా, ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు వైభవంగా జరగనున్న పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. వారి వెంట వచ్చిన ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహూకరించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను, ఆలయ ఛైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు.



# ఇక మా టైం మొదలైంది



**తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత కొత్త పార్టీ**

**'మీ టైం అయిపోయింది, మా టైం మొదలైంది' అంటూ సంచలన ట్వీట్**

**పార్టీ ఆవిర్భావ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు**

**తండ్రి కేసీఆర్ పార్టీ పాత పేరుతోనే కొత్త రాజకీయ ప్రయాణం**

2లో

# పెళ్లి పేరుతో మోసం..

## బిగ్‌బాస్ ఫేమ్ అషురెడ్డిపై రూ.9.35 కోట్ల చీటింగ్ కేసు

**పెళ్లి పేరుతో లండన్ ఇంజనీర్‌ను మోసం చేసినట్లు ఆరోపణ**

**నగదు, 5 కిలోల బంగారం, ఫ్లాట్లు తీసుకుందని ఫిర్యాదు**

**హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు**

సోషల్ మీడియా, బిగ్‌బాస్‌తో పాప్యులర్ అయిన సినీ నటి అషురెడ్డిపై హైదరాబాద్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తన వద్ద నుంచి రూ.9.35 కోట్లు కాజేసిందని లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వై.వి.ధర్మేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం షేక్‌పేట్‌కు చెందిన ధర్మేంద్ర 2018లో భారత్‌కు వచ్చినప్పుడు అషురెడ్డి (వెంకట అశ్వినిరెడ్డి) పరిచయమైంది. తాను అమెరికాలో చదువుకుని, సినిమా అవకాశాల కోసం హైదరాబాద్ వచ్చినట్లు ఆమె తెలిపారు.



2లో

# తెలంగాణలో సెన్సస్ 2027

## సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం

**స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**

**కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం**

2లో

**తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే**

**ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు**



తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# అమెరికా అధ్యక్షులపై దాడులు..

2లో



# టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి..



**టోల్ ప్లాజా సిబ్బందిపై ఎమ్మెల్యే అనుచరుల దాడి**

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు అనుచరుల దౌర్జన్యం**

**మహిళా ఉద్యోగిని జుట్టు పట్టుకుని కొట్టిన గన్‌మన్**

**ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం**

2లో

**దాడికి పాల్పడిన వారిపై కేసులు పెట్టాలని ఆదేశం**

# ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత...

**రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల**

**సరఫరా లోపాల వల్లే కొన్ని బంకులు మూతపడ్డాయని వెల్లడి**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**పెట్రోల్ బంకుల మూసివేతపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు**

**ఆయిల్ డిపోలను నిరంతరం తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశం**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కొన్ని పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టడం, ప్రజలు క్యూలలో నిలబడటం వంటి పరిణామాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేవలం సరఫరా లోపాల కారణంగానే కొన్నిచోట్ల ఇబ్బందులు



2లో

# ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పులు..

## ఖండించిన ప్రధాని మోదీ



**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పుల కలకలం**

**బయటపడిన ట్రంప్.. ఆయన కుటుంబ సభ్యులు**

2లో

**ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ**

**ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదంటూ మోదీ వ్యాఖ్య**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరైన ఒక కార్యక్రమం వద్ద కాల్పుల ఘటన చోటుచేసుకోవడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనను ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని స్పష్టం చేశారు.

నంది పత్రిక

సోమవారం 27 - 04 -2026

# పెళ్లి పేరుతో మోసం..

కొద్దిరోజుల్లోనే ప్రేమ పేరుతో దగ్గరై, పెళ్లి చేసుకుంటానని నమ్మించారు. ఆ తర్వాత ఆర్థిక అవసరాల పేరుతో ధర్మేంద్ర నుంచి నగదు, బంగారం, ఆస్తులు కొనుగోలు చేయించుకుని తన పేరు మీదే రిజిస్టర్ చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అషరెడ్డి కుటుంబ సభ్యులు కూడా పెళ్లి సంబంధం ఖాయం చేస్తున్నట్లు హడావుడి చేసి, ఆ తర్వాత ముఖం చాటేశారని బాధితుడు తెలిపారు. ఈ విషయమై ధర్మేంద్ర తండ్రి సత్యనారాయణ మాట్లాడుతూ “2025 వరకు నా కుమారుడి నుంచి అషరెడ్డి రూ.9.35 కోట్ల నగదు, సుమారు 5 కిలోల బంగారం, ఫ్లాట్లు, వాహనాలు కొనుగోలు చేయించుకుంది. ఆమె సోదరి కూడా అదనంగా రూ.50 లక్షలు తీసుకుంది“ అని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు అషరెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తెలంగాణలో సెన్సస్ 2027
## సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభం

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు. మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.పౌరులు ఒవ.ఎవఅంబం.స్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 15-20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమెరికాను ఇరాన్ కొట్టింది
## మామూలు దెబ్బ కాదు!

అమెరికాతో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ జరిపిన దాడుల వల్ల మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలకు ఊహించిన దానికంటే చాలా ఎక్కువ నష్టం వాటిల్లినట్లు అమెరికా అధికారులే అంగీకరిస్తున్నారు. ఈ నష్టం విలువ బిలియన్ల డాలర్లలో ఉంటుందని, మరమ్మతులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఎన్‌బీసీ న్యూస్ తన కథనంలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ దళాలు ఏడు దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో కమాండ్ సెంటర్లు, విమాన హ్యాంగర్లు, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థలు, రన్‌వేలు, రాడార్లతో పాటు కొన్ని విమానాలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికాకు చెందిన అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఛేదించుకుని, ఇరాన్‌కు చెందిన పాతతరం ఎఫ్-5 ఫైటర్ జెట్ కూడా దాడి చేయగలగడం అమెరికా సైనిక వర్గాలను ఆశ్చర్యపరిచింది. సౌదీ అరేబియాలోని ఒక ఎయిర్ బేస్ పై దాడిలో అమెరికా నిఘా విమానం (అవాక్స్) ధ్వంసమైన చిత్రాలు కూడా వెలుగులోకి వచ్చాయి.

# పెదవి విరుపు మొదలైందా?

'కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానిచ్చేదిలే! ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే నా పేరు మార్చుకుంటా!' ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన తాజా ప్రతిజ్ఞ. 'ఎంత మంది కోరుకున్నా నేను చచ్చేదే లేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి గోసపడుతున్నామని ప్రజలు తెలుసుకున్నారు. నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా!' ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విసిరిన ప్రతి సవాల్.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే మళ్లీ తనను అధికారంలోకి తెస్తాయని కేసీఆర్ బలంగా నమ్ముతున్నారు. అది ఆయన ఇష్టం. అయితే, సొంత బిడ్డ కవిత ఇప్పుడు ఆయనకు పంటి కింద రాయిలా మారారు. సొంతంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసుకున్న కవిత కేసీఆర్‌ను ఎండగట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో జగన్ రెడ్డితో విభేదించిన ఆయన సోదరి షర్మిల 2024 ఎన్నికల్లో ఆయనకు ఎంతో కొంత నష్టం చేశారు. రాజకీయంగా షర్మిల నిలదొక్కుకోలేక పోతున్నా సోదరుడు జగన్ రెడ్డి నైజాన్ని ప్రజలకు వివరించడంలో మాత్రం ఆమె సక్సెస్ అయ్యారు.పెన్షనర్లతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడదు. 2004కు పూర్వం ఉమ్మడి రాష్ట్రంలో, చంద్రబాబు ప్రభుత్వంలో తమకు రావాల్సిన పెన్షన్‌లో కోత విధించారన్న కసితో పెన్షనర్లు ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేశారు. కేసీఆర్ హయాంలోనూ ఇదే జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికీ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు శాపనార్థాలు పెడుతున్నారు.తెలంగాణ ప్రభుత్వమే కాదు- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభంలోనే ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా ఈ జాబితాలో చేరబోతున్నాయి. ప్రభుత్వాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడానికి రాజకీయ పార్టీలే కారణం కానీ ఉద్యోగులు కాదు కదా? సమస్యలు వికటించే వరకు పట్టించుకోకపోతే ఎలా?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కొన్ని పొరపాట్లు చేస్తున్నారు. తన మనసులో ఏముందో, ఎటు ప్రయాణించాలని అనుకుంటున్నారో ముందుగా ఇతరులతో పంచుకోవడం లేదు. సమస్య ముదిరినప్పుడు మాత్రమే తాను ఏమనుకుంటున్నదీ మంత్రులు, అధికారులతో పంచుకుంటున్నారు. సమయ పాలన విషయంలో కూడా ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు ఉన్నాయి.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు ఎన్నికల హామీల కారణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. మంత్రులు, ప్రజా ప్రతినిధుల జీతాల్లో కోత విధించుకోవాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించుకుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిల చెల్లింపుల కోసం అదే బాటలో పయనించాలని అనుకుంటోంది.'కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి రానిచ్చేదిలే! ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే నా పేరు మార్చుకుంటా!' ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన తాజా ప్రతిజ్ఞ.'ఎంత మంది కోరుకున్నా నేను చచ్చేదే లేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి గోసపడుతున్నామని ప్రజలు తెలుసుకున్నారు. నేను బరాబర్ మళ్లీ అధికారంలోకి వస్తా!' ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విసిరిన ప్రతి సవాల్.నిజానికి ఈ ఇరువురు నాయకులు ఇటువంటి సవాళ్లకు బదులు కొంచెం ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుండేది. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇటువంటి ప్రతిజ్ఞలు ఉపశమనం కలిగించవు. అధికారం కోల్పోయి రెండున్నర సంవత్సరాలైనా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంతవరకు ఆత్మపరిశీలన చేసుకోవడానికి ఇష్టపడటంలేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫాల్తు హామీలను నమ్మి ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని భావిస్తున్న కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన తప్పులను గుర్తించి సరిచేసుకోవడానికి సిద్ధపడటం లేదు. ప్రజలే తప్పుచేశారని భావిస్తున్న ఆయనను ఎవరు మార్చాలి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన కేసీఆర్ మొదటి టర్మ్‌లో మంచిగానే పరిపాలించారు. పార్టీలో, ప్రభుత్వంలో క్రమశిక్షణ కట్టు తప్పకుండా జాగ్రత్తపడ్డారు. రెండో పర్యాయం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనలో దొర పోకడలు పొడసూపాయి. వ్యవస్థలు బలహీనపడ్డాయి. అవినీతి పెచ్చరిల్లింది. తనను ప్రశ్నించిన వారందరిపైనా అలిగారు. చివరకు అన్ని వర్గాల వారినీ దూరం చేసుకున్నారు. వాస్తవాలు అంగీకరించడానికి కేసీఆర్ ఇప్పటికీ సిద్ధంగా లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంలో ఎవరు ఎంత చెప్పినా ఆయన చెవికి ఎక్కడం లేదు. ప్రజలే తప్పు చేశారని ఇప్పటికీ చెబుతున్న ఆయనకు మళ్లీ చెప్పి కూడా ప్రయోజనం లేదు.

# టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి..

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లాలోని టోల్‌ప్లాజా సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అనుచరుల దాడిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు.వివరాల్లోకి వెళితే, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తన అనుచరులతో కలిసి తిరుమల దర్శనం ముగించుకుని తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారిపై ఉన్న గండబోయినపల్లె టోల్‌గేట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ సిబ్బంది ఎమ్మెల్యే వాహనాన్ని గుర్తించినప్పటికీ టోల్ ఫీజు చెల్లించాలని కోరడంతో వివాదం మొదలైంది. దీంతో ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే అనుచరులు, గన్‌మన్ రెచ్చిపోయారు. “ఎమ్మెల్యే వాహనాన్నే ఆపుతారా?“ అంటూ సిబ్బందిపై దాడికి దిగారు. గన్‌మన్ టోల్ బ్యారియర్‌ను ధ్వంసం చేయడంతో పాటు, టోల్‌ప్లాజా మేనేజర్ రవిపై, మహిళా ఉద్యోగిని శ్రీలతపై చేయి చేసుకున్నాడు. మహిళ జుట్టు పట్టుకుని కొట్టిన దృశ్యాలు సీసీటీవీలో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ ఘటన జరిగినంతసేపు ఎమ్మెల్యే సురేంద్రబాబు తన వాహనంలోనే ఉండటం గమనార్హం.

## ఏపీలో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూత..

తలెత్తాయని, ఇంధన నిల్వలకు లోటు లేదని ఆయన తెలిపారు. కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరతను సృష్టిస్తూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సరఫరా వ్యవస్థకు ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ డిపోలతో పాటు ప్రైవేట్ కంపెనీల అవుట్‌లెట్లను కూడా జిల్లా అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. పెట్రోల్ బంకుల వద్ద శాంతిభద్రతల సమస్యలు రాకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కోరారు.ఈ అంశంపై ఎంపీ పురందేశ్వరి కూడా స్పందిస్తూ, కొన్ని ఏజెన్సీలు కృత్రిమ కొరత వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, పెట్రోల్ బంకుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆమె సూచించారు. కాగా, రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలపై సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రకటనలతో క్షేత్రస్థాయిలో పరిస్థితి త్వరలోనే చక్కబడుతుందని భావిస్తున్నారు.

## ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పులు..
## ఖండించిన ప్రధాని మోదీ

అధ్యక్షుడు ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారన్న వార్త తనకు ఉపశమనం కలిగించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో శనివారం రాత్రి వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. అదే సమయంలో హోటల్ వద్ద తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో తీవ్ర కలకలం రేగింది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులతో పాటు ఉన్నతాధికారులను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం విందును రద్దు చేశారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. “అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ, ఉపాధ్యక్షుడు క్షేమంగా, ఎలాంటి హాని జరగకుండా బయటపడ్డారని తెలిసి ఊరట చెందాను. వారి భద్రత, శ్రేయస్సు కోసం నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదు. దానిని నిస్సందేహంగా ఖండించాలి“ అని పోస్ట్ చేశారు.అటు ఈ ఘటనపై వైట్ హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. పలు ఆయుధాలు ధరించిన ఓ వ్యక్తి సెక్యూరిటీ చెక్‌పాయింట్ వైపు దూసుకొచ్చాడని తెలిపారు. సీక్రెట్ సర్వీస్ సభ్యులు అతడిని అడ్డుకున్నారని చెప్పారు. ఆ దుండగుడు ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌పై కాల్పులు జరిపాడని, అయితే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ధరించడం వల్ల అతను సురక్షితంగా ఉన్నాడని వివరించారు. ఆ ఏజెంట్ ప్రస్తుతం మంచి ఆరోగ్యంతో ఉన్నారని ట్రంప్ పేర్కొన్నారు.దాదాపు 50 గజాల దూరం నుంచి ఆ వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చాడని ట్రంప్ తెలిపారు. నిందితుడిని 'మతిస్థిమితం లేని వ్యక్తిగా పేర్కొన్నారు. అధికారులు అతడిని 'లోన్ వుల్ఫ్' (ఒంటరిగా దాడి చేసేవాడు)గా భావిస్తున్నారని, ఈ దాడికి ఒక్కడే పాల్పడ్డాడని చెప్పారు. ప్రస్తుతం నిందితుడు అదుపులో ఉన్నాడు.

# శత వసంతాల విద్యా కల్పవృక్షం

తెలుగుజాతి విద్యా చరిత్రలో ఏప్రిల్ 26 ఒక స్వర్ణాక్షర దినం. 1926, ఏప్రిల్ 26న ఒక చిన్న విత్తనంగా నాటబడి కాలానుగుణంగా మహావృక్షంగా విస్తరించిన ఆంధ్ర విశ్వకళాపరిషత్ (ఆంధ్రా యూనివర్సిటీ) వందేళ్ల మైలురాయిని అధిగమిస్తోంది. ఒక ప్రాంతీయ విద్యా అవసరానికి రూపం దాల్చిన ఈ విశ్వవిద్యాలయం, కాలక్రమేణా తెలుగుజాతి మేధస్సుకు దిశానిర్దేశం చేసే ధ్రువతారగా వెలుగొందింది. సంప్రదాయ విద్యల పునాదులపై నిలబడి, ఎప్పటికప్పుడు మారుతున్న శాస్త్రసాంకేతిక పరిణామాలను ఒడిసిపట్టుకుంటూ, విజ్ఞాన వికాసానికి స్వతంత్ర వేదికగా నిలిచింది.బ్రిటిష్ పాలన కాలంలో తెలుగు ప్రాంతంలో ఉన్నత విద్యకు స్వతంత్ర వేదిక లేకపోవడం మేధావులను కలవరపెట్టింది. తెలుగు భాష, సంస్కృతి, శాస్త్ర విజ్ఞాన వికాసానికి ప్రత్యేక విశ్వవిద్యాలయం కావాలన్న ఆలోచన ఒక విద్యా ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఆ ఉద్యమానికి ప్రాణం పోసి, ఆలోచనకు రూపం ఇచ్చిన యుగదృష్టి గల మహామేధావి సర్ డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి. ఆయన అంకితభావంతో చేసిన కృషి ఫలితంగానే ఆంధ్ర విశ్వకళాపరిషత్ మొదట గుంటూరులో ప్రభవించింది. ఇది కేవలం ఒక విద్యాసంస్థ స్థాపన కాదు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి, జాతి మేధస్సుకు గర్వకారణంగా నిలిచిన ఘట్టం. తర్వాత, విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని సముద్ర అలల సోయగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.విశ్వవిద్యాలయ ప్రారంభ దశలో జైపూర్ మహారాజు అందించిన భూరి విరాళం ఈ విద్యా వృక్షానికి బలమైన పునాది వేసింది. భవనాలు, వసతులు, అకడమిక్ విస్తరణకు ఈ సహాయం దోహదపడింది. తెలుగు ప్రాంతానికి చెందని రాజు అయినప్పటికీ, విద్యా విలువలను గుర్తించి ఆయన చేసిన ఈ సహకారం ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం.ప్రారంభ దశలో ఆంధ్ర విశ్వకళాపరిషత్ పరిధి విశాఖపట్నానికి మాత్రమే పరిమితం కాలేదు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు విస్తరించిన అనేక డిగ్రీ కాలేజీలకు అనుబంధ విశ్వవిద్యాలయంగా ఇది వ్యవహరించింది. దీంతో ఆంధ్ర ప్రాంతమంతటా ఉన్నత విద్య ఒకే ప్రమాణంతో వికసించి, విద్యా వ్యవస్థకు స్పష్టమైన దిశానిర్దేశం లభించింది. ఇది ఉన్నత విద్య చరిత్రలో విప్లవాత్మక మలుపు.ఆరంభంలో కళాశాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాలు, న్యాయశాస్త్రం వంటి కొద్ది విభాగాలతోనే ఈ విద్యా ప్రయాణం మొదలైంది. విభాగాలు తక్కువైనా, బోధనలో లోతు, పరిశోధనలో నిబద్ధత ఎక్కడా రాజీపడలేదు. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థులను కేవలం పట్టభద్రులుగా కాదు, జాతి మేధస్సును శిల్పులుగా తీర్చిదిద్దింది. తర్వాతకాలంలో ఎందరో దేశ, విదేశాల్లోని విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ఆచార్యులు, శాస్త్రసాంకేతక నిపుణులు, న్యాయవాదులు, జడ్జీలు, రాజకీయ నాయకులతోపాటు సినిమా దర్శకులు, కళాకారులను అందించింది.ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఎదుగుదలలో ఉపకులపతులుగా సేవలందించిన మహామేధావుల పాత్ర మరువలేనిది. సర్ కట్టమంచి రామలింగారెడ్డి సంస్థ వ్యవస్థాపకుడుగానే కాకుండా ఉపకులపతిగా అకడమిక్ క్రమశిక్షణకు పునాదులు వేశారు. విద్య ద్వారా మానవ విలువలు వికసించాలన్న ఆయన తత్వం ఈ సంస్థకు ఆత్మగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపకులపతిగా సేవలందిస్తూ, విశ్వవిద్యాలయాన్ని తన మేధో ప్రతిష్ఠతో అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారు. అలాగే డాక్టర్ వాసిరెడ్డి శ్రీకృష్ణ ఉపకులపతిగా పరిపాలనా పటిష్ఠతకు, విద్యా ప్రమాణాల బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారు. సర్ సి.వి.రామన్ వంటి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తల మేధో ప్రభావం, డాక్టర్ సూరి భగవంతం వంటి విద్యావేత్తల ప్రత్యక్ష కృషి విశ్వవిద్యాలయాన్ని పరిశోధనలో అగ్రస్థానంలో నిలిపింది.ఆంధ్ర రాష్ట్ర అవతరణ అనంతరం ప్రారంభ శాసనసభ సమావేశాలకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని టి.యల్.యన్ సభా హాల్ వేదిక అయింది. డా. వాసిరెడ్డి శ్రీకృష్ణ గ్రంథాలయం పరిశోధకులు, విద్యావేత్తలకు విజ్ఞాన దేవాలయంగా నిలిచింది. అలాగే కాన్వొకేషన్ హాల్, అసెంబ్లీ హాల్, నాటక రంగం వంటి ప్రాంగణాలు విద్యా, సాంస్కృతిక, దృశ్యమాధ్యమ కార్యక్రమాలకు కేంద్రాలుగా మారి, ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యతో పాటు ప్రజాస్వామ్య, సాంస్కృతిక చరిత్రలో కూడా విశిష్ట స్థానాన్ని సంపాదించింది.కాలక్రమేణా ఆంధ్ర విశ్వకళాపరిషత్ విభాగాలపరంగా, కోర్సులపరంగా విస్తరించింది. సంప్రదాయ విద్యలతో పాటు కాలానుగుణంగా శాస్త్రసాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఆధునిక విద్యలకు నిలయంగా మారింది. వందకు పైగా విభాగాలు, పరిశోధనా కేంద్రాలు క్రియాశీలకంగా ఉన్నాయి. ఇక్కడ జాతీయఅంతర్జాతీయ పరిశోధన నిధులు, ప్రాజెక్టులతో విశ్వవిద్యాలయం విద్యా విప్లవానికి కేంద్రబిందువై, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచి, తమ మూలాలను గర్వంగా గుర్తుచేసుకుంటున్నారు. సాహిత్యం, విద్య, విజ్ఞానం, మానవీయ విలువల వికాసానికి కృషి చేసిన ఆంధ్ర విశ్వకళాపరిషత్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, తిరుపతి వెంకటకవులు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, ఇందిరాగాంధీ, విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, డా. యం.యస్.విశ్వనాథన్, డా. వై.నాయుడమ్మ, అక్కినేని నాగేశ్వరరావు, యన్.టి.రామారావు, డా. సి.నారాయణ రెడ్డి, పీసపాటి నరసింహమూర్తి వంటి అనేక మహనీయులను గౌరవ పురస్కారాలతో సత్కరించి తన విశిష్టతను దేశవ్యాప్తంగా చాటుకుంది ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల చరిత్రను వెనక్కి తిరిగి చూసుకుంటే అది విజయాల పరంపర. ముందుకు చూస్తే ఇది ఆశల దిశానిర్దేశం. నేడు వంద సంవత్సరాల గతాన్ని గౌరవంగా స్మరించుకుంటూనే, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకత్వాన్ని దృష్టిలో పెట్టుకుని నిలవడానికి సిద్ధమైంది. నూతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు, అంతర్జాతీయ భాగస్వామ్యాలతో తదుపరి శతాబ్దంలో మరింత వెలుగులు చిందించేందుకు సిద్ధమైంది. వంద సంవత్సరాల విద్యా వృక్షం ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు జాతికి గర్వకారణం.

## జిల్లా చరిత్రలో తొలిసారి..

ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాలను సందర్శించనున్నారు. ఉప రాష్ట్రపతి పదవిలో ఉండగా శ్రీకాకుళంలో పర్యటించడం జిల్లా చరిత్రలోనే ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాను గతంలో దివంగత మాజీ రాష్ట్రపతులు వీవీ గిరి, ఏపీజే అబ్దుల్‌కలాం, మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తదితర ప్రముఖులు సందర్శించారు. వారంతా పదవీకాలం ముగిసిన తర్వాతే జిల్లాకు వచ్చారు. ఈ నేపథ్యంలో అధికారిక హోదాలో ఉన్న ప్రస్తుత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రాకకు జిల్లాలో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా పర్యటన ముగిసే వరకు జిల్లాలో ప్రైవేట్ డ్రోన్ల వినియోగంపై పూర్తి నిషేధం విధించారు. ఆదివారం కేంద్ర భద్రతా విభాగంతో కలిసి ముందస్తు తనిఖీలు చేపట్టారు. అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాలతోపాటు.. మిల్లు జంక్షన్, డచ్ బంగ్లా నుంచి పర్యటన సాగే మార్గాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, కేంద్ర హోంశాఖ, ఉప రాష్ట్రపతి సెక్రటేరియట్ అధికారులు స్వయంగా పరిశీలించి సమీక్షించారు. ప్రొటోకాల్ అధికారి అమిత్ శర్మ, అశుతోష్‌తోపాటు సీఆర్పీఎఫ్-2 ఇన్ కమాండ్(2ఐసీ) ధర్మబీర్ జాకర్ క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులకు కీలక సూచనలు చేశారు. ఉపరాష్ట్రపతితోపాటు వీఐపీలు ఆలయానికి చేరుకునే మార్గంలో ప్రత్యేక నిఘా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే కలెక్టరేట్ వద్ద డచ్‌బంగ్లా ఆవరణలో హెలీప్యాడ్‌ను పరిశీలించారు. పర్యటన సందర్భంగా శ్రీకూర్మం, అరసవల్లి క్షేత్రాలను సర్వాంగసుందరంగా అలంకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనలో లోపాలు లేకుండా అధికారులతా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తనిఖీల్లో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, ఆర్డీవోలు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, డీఎస్పీ వివేకానంద, సీఐ పైడపునాయుడు, ఎస్ఐ గంగరాజు, తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో రమేష్, ఈవోలు కేఎన్‌వీడీవీ ప్రసాద్, వాసుదేవరావు, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.



# సీఎం, పవన్‌పై పోస్టుల కేసు.

### అనుచిత పోస్టుల కేసులో సజ్జల భార్గవరెడ్డి విచారణ
### రెండో రోజు కూడా విచారణకు హాజరైన భార్గవరెడ్డి
### పులివెందుల డీఎస్పీ ఎదుట కొనసాగుతున్న విచారణ
### సీఎం, పవన్, లోకేశ్‌పై పోస్టులు పెట్టినట్లు ఆరోపణలు
### మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై ప్రశ్నిస్తున్న పోలీసులు

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సజ్జల భార్గవరెడ్డి విచారణ రెండో రోజుకు చేరింది. పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో ఆయన ఆదివారం మరోసారి విచారణకు హాజరయ్యారు.నిన్న సుదీర్ఘ సమయం పాటు విచారించిన పోలీసులు, ఇవాళ కూడా హాజరుకావాలని ఆదేశించడంతో భార్గవరెడ్డి మధ్యాహ్నం పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ ఎదుట విచారణకు వచ్చారు. ఈ కేసులో ఆయనతో పాటు వర్రా రవీందర్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై కూడా ఆరోపణలు ఉన్నాయి. 2022 నుంచి టీడీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని భార్గవరెడ్డి అసభ్యకర పోస్టులు పెట్టించారని, తాడేపల్లిలోని ఐకాన్ బిల్డింగ్‌ను కేంద్రంగా చేసుకుని 130 మంది కన్వీనర్లతో ఈ కార్యకలాపాలు నడిపారని పోలీసులు గుర్తించారు. ఈ రోజు విచారణలో భాగంగా మార్ఫింగ్. అశ్లీల ఫొటోలు, ఫోన్ డేటా, ల్యాప్ టాప్ గురించి సైబర్ క్రైమ్ అధికారుల బృందం భార్గవరెడ్డిని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో పాటు షర్మిల, సునీత, విజయమ్మ వంటి వారిపై కూడా అసభ్యకర పోస్టులు పెట్టించారన్న ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. 2024 నవంబర్ 8న నమోదైన ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

## ఇక మా టైం మొదలైంది: కవిత



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన ఆమె, ఆ తర్వాత చేసిన తొలి ట్వీట్ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'మీ టైం పూర్తయ్యింది.. మా టైం మొదలైంది“ అంటూ ఎక్స్‌లో ఆమె పోస్టు పెట్టారు.శనివారం హైదరాబాద్‌లోని మునీరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాజకీయాల్లో తన పార్టీ ఒక కొత్త శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తున్న కవిత, ఎట్టకేలకు సొంత పార్టీతో ప్రజల ముందుకు వచ్చారు. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ అసలు పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)'ని పోలి ఉండేలా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని నామకరణం చేయడం. బీఆర్ఎస్ నుంచి వేరుగా, సొంత రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె చేసిన ట్వీట్, ఎవరిని ఉద్దేశించిందనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.

# పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలు..





## పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి విజయవంతంగా 67వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం.

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 26 ( నంది పత్రిక )** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 67వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 67వ మెగా వైద్య శిబిరంలో 1000 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ మౌలాలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రజక. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని దొర్నిపాడు మండలంలో శ్రీకాంత్ మరియు వెంకటరమణ స్వగృహం నందు వివాహ కార్యక్రమంలో అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో మెలగాలని ఆకాంక్షించారు. తధానంతరం వివాహానికి హాజరైనటువంటి బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అతిథులకు వివిధ రకాల వంటకాలతో కనివిందు చేశారు. ఆయనతోపాటు నాగయ్య, మదిలేటి, జిలేబి, మహేష్, మదిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్ విందులో కాల్పులు... ఇదే అదనుగా ఖరీదైన వైన్ బాటిళ్లు ఎత్తుకెళ్లిన 'అతిథులు'

వాషింగ్టన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో కాల్పుల కలకలం రేగగా, మరోవైపు కొందరు చేసిన పని తీవ్ర వివాదాస్పదమైంది. ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన సమయంలో, కొందరు టేబుళ్లపై ఉన్న ఖరీదైన వైన్ బాటిళ్లను చేతుల్లో పట్టుకుని బయటకు వెళ్లడం కెమెరాల్లో రికార్డయింది. ఈ వీడియోలు వైరల్ కావడంతో జర్నలిస్టుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం రాత్రి వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఈ వార్షిక విందు జరిగింది. దీనికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ, ఉన్నతాధికారులు, జర్నలిస్టులు, ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా బాల్‌రూమ్ సమీపంలో ఒక్కసారిగా కాల్పుల శబ్దం వినిపించడంతో తీవ్ర గందరగోళం నెలకొంది.

# వైభవంగా వాసవి జయంతి వేడుకలు





**రుద్రవరం ప్రతినిది ఏప్రిల్ 26 (నంది పత్రిక):** రుద్రవరం మండల కేంద్రంలో ఆదివారం వాసవి జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామడుగు శేష ఫణి శర్మ, జగన్ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, 108 వెండి పుష్పాలతో ప్రత్యేక అర్చన కార్యక్రమాలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంకదార శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు కోశాధికారి నల్లగట్ల వెంకట సత్యనారాయణ, కార్యదర్శి పాలూరి సుబ్రమణ్యం, మరియు ఇతర కమిటీ సభ్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో పెరుమాళ్ళ నరసింహయ్య, వెంకట సురేంద్ర కుటుంబ సభ్యులు పూజా దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం యువజన సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి పల్లకి గ్రామోత్సవం కన్నులపండువగా సాగగా, రాత్రి మహా మంగళహారతి అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో మండలంలోని ఆర్యవైశ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి చరిత్రను వివరించారు. వైశాఖ శుద్ధ దశమి పర్వదినాన ఆర్యవైశ్య కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. అహింస, త్యాగం మరియు ధర్మ రక్షణకు మారుపేరుగా నిలిచిన వాసవి మాత అవతారం లోక కళ్యాణం కోసం ఉద్భవించింది. ద్వాపర యుగం ముగిసే సమయంలో, పెనుగొండ రాజధానిగా వైశ్య సామ్రాజ్యాన్ని పరిపాలిస్తున్న కుసుమ శ్రేష్ఠి, కుసుమాంబ దంపతులకు పుత్రకామేష్టి యాగం ఫలితంగా విష్ణు అంశతో విరూపాక్షుడు, పరాశక్తి అంశతో వాసవి జన్మించారు. చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతనతో పెరిగిన వాసవి దేవి, అసాధారణ మేధస్సుతో అందరినీ అలరించేది.ఒకానొక సందర్భంలో విష్ణువర్ధన మహారాజు పెనుగొండ పర్యటనకు వచ్చినప్పుడు వాసవి మాత సౌందర్యానికి ముగ్ధుడై ఆమెను వివాహం చేసుకోవాలని ఆశిస్తాడు. అయితే వాసవి దేవి జన్మతహా కన్యగా ఉండి లోకానికి ధర్మాన్ని బోధించేందుకు అవతరించిన శక్తి కావడంతో, ఆ వివాహ ప్రతిపాదనను తిరస్కరిస్తారు. అయినప్పటికీ రాజు బలప్రయోగంతో ఆమెను దక్కించుకోవాలని ప్రయత్నించడంతో, అన్యాయానికి లొంగకూడదని మరియు అనవసర రక్తపాతం జరగకూడదని అమ్మవారు భావిస్తారు.

ఆత్మగౌరవం కోసం, కుల ధర్మ రక్షణ కోసం ఆమె అగ్ని ప్రవేశం చేయాలని నిర్ణయించుకుంటారు. అమ్మవారి నిర్ణయాన్ని అనుసరిస్తూ 102 గోత్రాలకు చెందిన వైశ్య దంపతులు కూడా అగ్నిగుండంలోకి దూకి ఆత్మబలిదానం చేస్తారు. అగ్ని ప్రవేశం చేసే ముందు వాసవి మాత తన నిజరూపాన్ని చూపి, అహింస యొక్క ప్రాముఖ్యతను లోకానికి చాటిచెప్పారు. హింస ద్వారా దేనినీ సాధించలేమని, త్యాగం మరియు శాంతి మార్గంలోనే ధర్మం వర్ధిల్లుతుందని ఆమె చేసిన బోధనలు నేటికీ ఆదర్శప్రాయం. నాటి నుంచి ఆ 102 గోత్రాల వారు తమ కులదైవంగా అమ్మవారిని పూజిస్తూ, ఆమె చూపిన అహింసా మార్గంలో నడుస్తున్నారు అని తెలిపారు.











# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన.



**రుద్రవరం ప్రతినిధి ఏప్రిల్ 26 (నంది పత్రిక):**మండల కేంద్రం రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 14 వఆరాధన ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏదుల బ్రహ్మానందరెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు.



# జాతీయ స్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ఛాలెంజ్ శాంతిరామ్ విద్యార్థులు ఘన విజయం

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . (నంది పత్రిక** ):లెండిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ: విజయనగరం వారి ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో, ఏప్రిల్ 25, 25, 2026 తేదీలలో ఆన్‌లైన్ విధానంలో జరిగిన "ది ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సెలబ్రేషన్స్ కమ్ ఛాలెంజ్ 2026" పోటీలలో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 25 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశంసనీయమైన ఉనికిని చాటుకున్నారు.రెండు రోజుల కార్యక్రమంలో వివిధ సంస్థలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది విద్యార్థుల భాషా ప్రతిభ, సృజనాత్మకత మరియు భావప్రసార నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక ఉజ్వల వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమంలో 'మైక్ & మైండ్: ఎక్స్‌ప్రెస్ టు ఇంప్రెస్', 'స్నాప్ స్పీక్: ఫ్రమ్ మీమ్ టు మీనింగ్', 'బ్రెయిన్‌బజ్: వర్డ్స్ & గ్రామర్ క్విజ్' వంటి అనేక రకాల పోటీలు జరిగాయి.విద్యార్థుల భావప్రకటనా సామర్థ్యాలను, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని మరియు ఆంగ్ల భాషను సమర్థవంతంగా ఉపయోగించడంలో వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలను రూపొందించారు.వీరిలో, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఫైనలిస్ట్ దశకు చేరుకుని, సంస్థకు కీర్తిని తెచ్చిపెట్టారు. ముఖ్యంగా, ఐఐఎంఎల్ మొదటి సంవత్సరం విద్యార్థిని సాదియా షేక్, మైక్ & మైండ్ పోటీలో తన అద్భుతమైన ప్రదర్శన మరియు ఆకట్టుకునే ఉచ్చారణ నైపుణ్యాలకు గాను, ఒక ఆకర్షణీయమైన నగదు బహుమతిని గెలుచుకుని ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.దీంతో పాటు, ఐఐఐ ఈసిఈ విద్యార్థిని బి. సునంద రెడ్డి తన అసాధారణమైన భావప్రసార మరియు ప్రజెంటేషన్ సామర్థ్యాలను ప్రదర్శించి, టాప్ 3 ఫైనలిస్టులలో స్థానం సంపాదించింది. విద్యార్థిని ధరణి కూడా అద్భుతంగా రాణించి, తన సృజనాత్మకత మరియు శీఘ్ర ఆలోచనా విధానాన్ని ప్రదర్శిస్తూ, స్నాప్ స్పీక్ పోటీలో టాప్ 3 ఫైనలిస్టులలో స్థానం సంపాదించింది.ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం, విద్యార్థులను వారి అద్భుతమైన విజయాలకు అభినందించి, వారి అంకితభావం మరియు కృషిని ప్రశంసించారు. విద్యార్థులలో భావప్రసార నైపుణ్యాలను పెంపొందించడంలో మరియు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో 'ది ఇంగ్లీష్ క్లబ్' గణనీయమైన పాత్ర పోషించిందని ఆయన నొక్కి చెప్పారు.కోఆర్డినేటర్ లావణ్య పరుచూరి మరియు ఇంగ్లీష్ విభాగాధిపతి ఎ. జి. వెంకటేశ్వర్లు కూడా విద్యార్థుల కృషిని, విజయాలను అభినందించారు. వారు పాల్గొన్నవారి చురుకైన భాగస్వామ్యాన్ని ప్రశంసించి, విద్యా మరియు సహ పాఠ్య కార్యకలాపాలలో రాణించడానికి నిరంతరం కృషి చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం ఆంగ్ల భాష యొక్క శక్తిని చాటి చెప్పడమే కాకుండా, విద్యార్థులను ఒక విస్తృత వేదికపై ఆత్మవిశ్వాసంతో సంభాషించడానికి, సృష్టించడానికి మరియు పోటీ పడటానికి ప్రేరేపించింది.



## శిరివెళ్ల మండలంలో స్వయం సహాయక బృందాలకు రూ.4.5 లక్షల నగదు పంపిణీ





**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం కామినేనిపల్లె గ్రామంలో కర్నూలు డయాసిస్ సాంఘిక సేవాసంస్థ (ఖఋూూ) ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాలకు నగదు పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. సూక్ష్మ, కుటీర పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహంగా మొత్తం రూ.4.5 లక్షలను మైక్రో క్రెడిట్ ప్రోగ్రాం కింద మహిళా బృందాలకు అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఫాదర్ తోట జోసఫ్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కర్నూలు డయాసిస్ (క్యాథలిక్) బిషప్ గోరంట్ల జ్వాన్నరెస్ మార్గదర్శకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఈ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ నిధులను వినియోగించుకుని మహిళలు సూక్ష్మ, కుటీర పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని ఆయన సూచించారు. కుటుంబ ఆర్థికాభివృద్ధికి మహిళలు కీలక పాత్ర పోషించాలని, సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కే డి ఎస్ ఎస్ ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సుంకులమ్మ దేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం.



**బేతంచెర్ల ఏప్రిల్ 26 ( నంది పత్రిక ).** బేతంచర్ల మండలంలోని బుగ్గానిపల్లె గ్రామంలో శ్రీ సుంకులమ్మ దేవత విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం మరియు బొడ్రాయి, నాగుల్లకట్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగాడోన్ నియోజక వర్గ శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ నియోజకవర్గం మాజీ ఎంఎల్ ఎ కోట్ల సుజాతమ్మల తనయుడు టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి హాజరయ్యారు. బుగ్గాని పల్లె గ్రామ ప్రజలతో కలిసిశ్రీ సుంకులా పరమేశ్వరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బొడ్రాయి మరియు నాగులకట్ట పూజా కార్యక్రమాలలో పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ,గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్య క్రమాలలో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం:సిపిఎం




**ఆత్మకూరు** :కార్మికుల ఉపాధి పై తీవ్ర ప్రభావం చూపబోతున్న పెట్రోల్, డీజిల్ కొరతను అరికట్టాలి అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ అన్నారు.

పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డీజిల్ కొరత కార్మికుల ఉపాధి పై తీవ్ర ప్రభావం చూపబోతున్నదని తక్షణమే పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టాలని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ముందర నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. రణధీర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా డీజిల్ బంకుల దగ్గర నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయని అరకొరగా స్టాకు ఉన్న బంకుల దగ్గర వాహనదారులు నిద్రాహారాలు మాని క్యూ లైన్ లలో వేచి ఉండవలసిన పరిస్థితులు దాపరించాయని అక్కడక్కడ వాహనదారుల మధ్య ఘర్షణలు కూడాచోటుచేసుకుంటున్నా యన్నారు. ఆత్మకూరు పట్టణ పరిధిలో ఉన్న 8 పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ కొరత వల్ల ప్రజా రవాణా సరుకు రవాణా వాహనాలు నిలిచిపోతున్నాయని దీని ప్రభావం రవాణా రంగ కార్మికులపై పడి వారి ఉపాధి కుంటుపడుతున్నదని దానివల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఇబ్బడి ముబ్బడిగా పెరిగే ప్రమాదం లేకపోలేదని, అదేవిధంగా ఆర్టీసీ చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మరోవైపు రైతాంగానికి ప్రకృతితో పాటు పాలకుల విధానాలు కూడా శాపంగా మారాయని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని ప్రకృతి వైపరీత్యాలు పెనుగాలులు,అధిక,అకాల వర్షాల వల్ల పంటలు రైతు చేతికి అందడం లేదని దానికి తోడు గోరుచుట్టుపై రోకటి పోటు అన్నట్లు డీజిల్ కొరతతో పంట కోత మిషన్లు ఆగిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారన్నారు.అయితే ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఎక్కడా పెట్రోల్ డీజిల్ కొరత లేదని ప్రకటనలు గుప్పిస్తున్నారని అదే నిజమైతే యుద్ధం పేరిట డీజిల్ బంకుల యాజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయా అన్నది తేల్చాలని అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏది ఏమైనా పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నివారణ చర్యలు తీసుకొని ప్రజలకు ఉపశమనం కలిగించాలని సిపిఎం పార్టీగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, ఏ సురేంద్ర,సద్దాం హుస్సేన్,వీరన్న,మహమ్మద్, తో పాటు పెట్రోల్ డీజిల్ సమస్య ఎదుర్కొంటున్న ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మానవ నాగరికతకుకుమ్మరి తొలి మెట్టు కుండ ఆయువు పట్టు

మానవ నాగరికతకుకుమ్మరి తొలిమెట్టు కుండ ఆయువు పట్టు కుండలో వంట ఆరోగ్యం మన వెంటపర్యావరణ పరిరక్షణలో కుమ్మరంబహుముఖపాత్రపోషిస్తుంది మట్టి పాత్రల్లో వంట కుండలో నీరు ప్రజారోగ్యానికి పంట కాన్సెర్ షుగర్ బీపీ జీవనశైలి వ్యాధులనుశాశ్వతంగా అరికట్ట వచ్చుమట్టి ముద్దకు ప్రాణం పోసే మాంత్రికుడు కుమ్మరిమానవ నాగరికతకు తొలి గురువు కుమ్మరి.గిర్రున తిరిగే కుమ్మరి చక్రంకాలానికి సాక్ష్యంకుమ్మరి చేతి వేళ్ళ కదలికఅద్భుత కళాకండాలనుసృష్టిస్తుశీది.మట్టిని తెచ్చి ఆరపెట్టికాళ్ళతో తొక్కిచేతులతోకలిపి చెమటోడ్చి మట్టిని కలిపి ముద్దగా చేర్చి అరచేతి స్పర్శతో వివిధరూపాలకు ఆకృతినిచ్చితన సృజనతో వంట పాత్రలు కనిపెట్టిన ప్రజారోగ్య ప్రదాత కుమ్మరినాటి ఆదిమానవుని అవసరాల నుండి నేటి ఆధునిక గృహాలంకరణ వరకుమట్టిపాత్రలేమనసంస్కృతికి చిరునామకుమ్మర చక్రమే పారిశ్రామిక అభివృద్ధికి తొలి మెట్టుకుండలు ప్రమిదలు కంచులుఐరేణి కుండలు గురుగులుగరిగెబుడ్డి పూజప్రతిమలు మాణిక్యాలుతయారు చేస్తూమట్టితో మొదలై మట్టిలో కలిసే జీవితానికి నిలువుటద్దం కుమ్మర వృత్తిశ్రమయేవ జయతే అన్న నినాదానికి కుమ్మర వృత్తినిలువెత్తు నిదర్శనంమనిషి.జీవితంలో పుట్టుక పెళ్లి మరణం వరకు విడదీయరాని సంబంధం కలిగిన కుమ్మరివృత్తిమహోన్నతమైందితర తరాల మానవ పరిణామ క్రమానికి కుమ్మర వృత్తి ప్రతిబింభంకుమ్మర వృత్తి కేవలం కుండలు చేయడమే కాదు ఆది మన జాతి గొప్ప సంస్కృతికి వారసత్వం.కుమ్మరి చక్రం శ్రామిక

**నైపుణ్యానికి నిదర్శనం**కుమ్మరి చక్రం తిరుగుతుంది.కాని కుమ్మరి బతుకు బండి కదలదు పస్తులే కుమ్మరి ఆస్తులైనాయిమట్టికి రూపం ఇస్తాడుకాని తన బతుకు మారదుమట్టితో కుండలు చేసే చేతులకు మిగిలేదిమట్టి పరికరాలు మాత్రమే

ఎండకు ఎండి వానకు తడిసి చెరువు గట్టున మట్టి మోసి గడ్డపారతో మట్టిని తవ్వి ఒళ్ళంతా హూనం చేసుకొని అనారోగ్యమే ఆస్తిగా దాపురించేకాళ్ళతో మట్టిని తొక్కి గడ్డలను కరిగించి ముద్దగామార్చే సరికి శరీరం అలిసిపోయి సారెపై పెట్టిన మట్టి ముద్దను తీర్చిదిద్దితున్నప్పుడు చేతివేళ్ళు

ఒత్తిడికి లోనైశక్తినికోల్పోతున్నాడు.కుండలనుఆవములోకాల్చేటపుడు సెగలు తగిలిమంటకు కరిగిపోతాడుప్లాస్టిక్ స్టీలు వస్తువుల దాటికి.కుమ్మర ఉత్పత్తులుతట్టుకోలేక ఆదరణ కోల్పోయి అల్లాడుతున్న కుమ్మరి

యంత్రలహూరులో మూగబోయిన సారెచక్రం ప్లాస్టిక్ అలజడిలో స్టీల్

మెరుపుల మధ్య మట్టి పరిమళం మసక బారిపోతుంది.శ్రమకు తగిన ఫలితాలు దక్కక

దళారుల దోపిడీకి భలౌతూ పేదరికం ఆకలిమంటల్లో జీవితాన్ని వెళ్లదీస్తున్నాడు.మార్కెట్లో గిట్టుబాటు ధరలులేక ఆర్థికంగా కుంగిపోతున్నారు.మట్టితో మాణిక్యాలు తయారు చేసే కళాకారుల ఉత్పతులకు

ఆదరణ లేక నిరుద్యోగం కోరల్లో చిక్కుకు పోయి బతుకు తెరువుకోసం పట్టణాలకు వలస పోతున్నార.ఆకలికేకల మధ్య చిక్కుకు పోతున్న కుమ్మర్లకుఆర్థిక సహాయం ఆధునిక సాంకేతికతను అందించి ప్రభుత్వం వారి జీవితాల్లో వెలుగులు నింపాలి తరతరాలుగా భారతీయ సంస్కృతిని కాపాడినకుమ్మర వృత్తి కుదేలైందికులవృత్తిని మించిందిలేదు గువ్వల చెన్న అన్న నాటి రోజులు అంతరించాయి.కులవృత్తిని వదిలిందే మిన్న అన్న నేటి రోజుల్లో కుమ్మర వృత్తికి ఆధరణ తగ్గింది.మట్టివాసన మరువద్దుకుమ్మర హస్తకళలు అంతం చేయద్దు.మనసంస్కృతికి చిహ్నామైన కుమ్మర వృతిని ఆదరిద్దాం మట్టి మనుషులజీవనోపాధిని రక్షిద్దాం.నేదునూరి కనకయ్యఅధ్యక్షులు తెలంగాణ కుమ్మర సంఘం అధ్యక్షులు తెలంగాణ

**ఎకనామిక్ ఫోరం**

**రచయిత కాలమిస్ట్**

**కరీంనగర్**



## మైనారిటీ మోర్చా జిల్లా కార్యవర్గం సమావేశంలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు నగరంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మైనారిటీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశ కార్యక్రమం మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షాహీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మైనారిటీ మోర్చా నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు కర్నూలు జిల్లాలో మైనారిటీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి ప్రతి మండలంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేయాలని, వాటిని గ్రామ స్థాయికి తీసుకెళ్లి పార్టీ కార్యక్రమాలను ప్రజల మధ్య విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. మైనారిటీ వర్గాల్లో పార్టీపై ఉన్న అపోహలను తొలగించి, "మైనార్టీలు అంటే బీజేపీ పార్టీకి వ్యతిరేకం కాదు" అనే నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మైనారిటీలకు విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అనేక అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సద్దాం మైనారిటీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ హవిలాన్ బాబు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుజాత , మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రషీద్, సెక్రటరీలు షేక్ అబ్దుల్ సత్తార్,సన్నీ, ట్రెజరర్ సత్తార్, సోషల్ మీడియా కన్వీనర్ షేక్ హుజెఫా,బీజేపీ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ నవీన్ మరియు మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.



## డీజిల్, పెట్రోల్ కొరతను అరికట్టండి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం

### బ్లాక్ లో అమ్మకాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### కర్నూలు డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు




**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా మరియు పరిసర నియోజకవర్గాలు పత్తికొండ, ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు మేజర్ టౌన్ లలో గత పదిరోజులు గా పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజా సరుకు రవాణా వాహనాలు ఎక్కడిక్కడ నిలిచి పోతున్నాయని పెట్రోల్, డీజిల్ కొరత వల్ల నిత్యవసర సరుకుల ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో క్రాంతి నాయుడు బోయ మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రభుత్వం ఒకవైపు చెపుతుంటే దానికి భిన్నంగా పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడంతో ఒకటి, రెండు బంకులు ఓపెన్ చేయడం వల్ల ఆటోలు, వాహనదారులు క్యూ లైన్ ల ద్వారా గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం కొరతను ఎందుకు నివారించలేక పోతుందని ప్రశ్నించారు. ప్రజలకు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా లేదని యుద్ధం పేరుతో ధరలు పెంచాలని చూస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం తక్షణమే పెట్రోల్ బంకులన్నీ తనిఖీ చేసి కృత్రిమ కొరత సష్టిస్తున్న బంకు యజమానులపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. పెట్రోల్, డీజిల్ కొరత వల్ల రవాణా రంగం పూర్తిగా దెబ్బతింటుందని, నిత్యావసర ధరలు కూడా పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని క్రాంతి నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

# దిన్నె దేవరపాడు గ్రామంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల క్రియాశీలక ఆత్మీయ సమావేశం





**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం దిన్నె దేవరపాడు గ్రామంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల క్రియాశీలక ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా సంధ్య విక్రమ్ కుమార్ ని ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంధ్యా విక్రమ్ కుమార్ జనసేన నాయకులను జనసైనికులను ఉద్దేశించి ఇలాంటి కార్యక్రమాలు కోడుమూరు నియోజకవర్గం నలుమూలల ప్రతి గ్రామంలో నిర్వహించి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేద్దామని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని కూటమి అధిష్టానం పొత్తులో భాగంగా మనకు కేటాయించే సీట్లను 100% స్ట్రైక్ రేట్ తో గెలుపొందే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు (రాయలసీమ జోన్ 2 కార్య నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ జ లక్ష్మన్న), సంధ్య డేవిడ్ కుమార్, కాశపోగు కృష్ణ బాబు, దీ చిత్రసేనుడు దీ శ్రీనివాసులు,దీ శివ, వీ శీను, వీ లోకేశ్వరుడు, (చిరంజీవి యువత చిన్న), ఆకెపోగు కుమార్, రేపల్లె సురేష్ కుమార్, దేవమాడ జాన్, శంకర్, గోపి, మున్నా, సురేష్, తిమ్మప్ప, మద్ది, రమేష్, శేషు కుమార్, రాము, శివకుమార్, నాగ శేషన్న అభి అఖిల్ మరియు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## జనసేన పార్టీ ముఖ్య నాయకుల క్రియాశీలక ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కోడుమూరు జనసేన పార్టీ ఇంచార్జి సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం దిన్నె దేవరపాడు గ్రామంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల క్రియాశీలక ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా శ్రీ సంధ్య విక్రమ్ కుమార్ ని ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంధ్యా విక్రమ్ కుమార్ జనసేన నాయకులను జనసైనికులను ఉద్దేశించి ఇలాంటి కార్యక్రమాలు కోడుమూరు నియోజకవర్గం నలుమూలల ప్రతి గ్రామంలో నిర్వహించి పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేద్దామని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని కూటమి అధిష్టానం పొత్తులో భాగంగా మనకు కేటాయించే సీట్లను 100% స్ట్రైక్ రేట్ తో గెలుపొందే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు (రాయలసీమ జోన్ 2 కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సి లక్ష్మన్న), సంధ్య డేవిడ్ కుమార్, కాశపోగు కృష్ణ బాబు, బి చిత్రసేనుడు బి శ్రీనివాసులు,బి శివ, యం శీను, యం లోకేశ్వరుడు, (చిరంజీవి యువత చిన్న), ఆకెపోగు కుమార్, రేపల్లె సురేష్ కుమార్, దేవమాడ జాన్, శంకర్, గోపి, మున్నా, సురేష్, తిమ్మప్ప, మద్ది, రమేష్, శేషు కుమార్, రాము, శివకుమార్, నాగ శేషన్న అభి అఖిల్ మరియు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



# అభివృద్ధికి జనగణన దోహదం





## 5కె రన్లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** దేశ అభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. ఆదివారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు నుంచి కలెక్టరేట్ వరకు 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హాజరై జెండా ఊపి రన్ను ప్రారంభించారు.కలెక్టరేట్ వద్ద విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. పురుషుల విభాగంలో, మనీష్ తొలి బహుమతి, గోవింద్ ద్వితీయ బహుమతి, వెంకట్ భరత్ తృతీయ బహుమతి సాధించారు.మహిళల విభాగంలో, రేణుక తొలి బహుమతి, సోనాక్షి ద్వితీయ బహుమతి, రామలక్ష్మి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు రూ.5,000 (మొదటి), రూ.3,000 (రెండవ), రూ.2,000 (మూడవ) నగదు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి స్వీయ జనగణనలో భాగంగా తమ వివరాలను ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతిఒక్కరూ పాల్గొంటే కచ్చితమైన, దోషరహిత సమాచారం లభిస్తుందని తెలిపారు. జనగణన సిబ్బంది చరవాణి నంబర్ తప్ప ఇతర వివరాలు, ఓటీపీలు అడగరని, వేలిముద్రలు లేదా ఐరిస్ సేకరించరని స్పష్టం చేశారు. ప్రజలు సందేహాల నివృత్తి కోసం 1855 టోల్ ఫ్రీ నంబర్ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ జనగణనకు అవకాశం ఉందని, ప్రజలు అధికారిక పోర్టల్లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. నమోదు పూర్తయ్యాక 11 అంకెల ప్రత్యేక సంఖ్య (రాజు×ణ) జెనరేట్ అవుతుందని తెలిపారు.

**ఎన్యుమరేటర్లకు సహకరించాలి: కమిషనర్** నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. మే 1 నుండి ఇంటింటా జనగణన సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటికే సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జనాభా లెక్కలు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు, దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేస్తే సమయం ఆదా అవుతుందని, ఖచ్చితమైన సమాచారం లభిస్తుందని చెప్పారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఎస్ఈఐడి నెంబర్ చూపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్. ఓ చిరంజీవి, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సెన్సస్ ఇంచార్జి అధికారి ఎస్. ఇశ్రాయోలు, ఎస్.ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా. ఎం. రఘు, డీఎస్డీఓ భూపతి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తూరు సుబ్బరాయునికి వెండి నాగభరణం విరాళం..!

ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం ప్రతినిధి. ఏప్రిల్ 26. నంది పత్రిక:**ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వెండి నాగభరణం విరాళంగా ఆదివారం భక్తులు సమర్పించాలని ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఆళ్ళగడ్డ పట్టణమునకు చెందిన విజయ మోహన్ రావు కుమారుడు వెంకట నాగరాజు అనే భక్తుడు, వారికి స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 395 గ్రాముల వెండి నాగభరణము వితరణ చేశారని, వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ కేసు పై డీఎస్పీ విచారణ



**కొత్తపల్లి - నంది పత్రిక:** ఈనెల 23 వ తేదిన ఎర్రమఠం గ్రామానికి చెందిన ఎలకంటి చిన్న ఓబులేసుపై పొలం విషయంలో పాతమాడుగుల గ్రామానికి చెందిన పెద్దవెంకట స్వామి, చిన్న వెంకట స్వామి, రాజులు కర్రలతో దాడి చేశారు. ఈ విషయంపై కొత్తపల్లి పోలీసు స్టేషన్ నందు 25 వ తేదిన ఈ ముగురిపై బాధితుడి పిర్యాదు మేరకు ఎస్ఐ జయశేఖర్ ఎస్సీఎస్టీ కేసునమోదు చేశారు. ఈ కేసుపై ఆదివారం ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సీఐ సరేష్కుమార్ రెడ్డిలు ఎస్ఐ జయశేఖర్ తో కలసి విచారణ చేపట్టారు. స్వయంగా సమస్యాత్మక పొలంను పరిశీలిచారు. అదేవిధంగా చుట్టపక్కల రైతులను, గ్రామస్థులను విచారించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఓబులేసుపై దాడి కేసుపై పాతమాడుగుల గ్రామంలో విచారించామన్నారు. పొలం ఎప్పటి నుంచి ఎవ్వరు సాగులో ఉన్నారు. ఎవరిపై ఆన్లైన్ ఉంది. సమస్య తలెత్తడానికి గల కారణాలను దర్యాప్తులో సేకరించామన్నారు. తదుపరి విచారణ అనంతరం సమస్యను పూర్తిగా పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు.



# అత్యంత వైభవంగా శ్రీ బ్రహ్మంగారి 333 వ ఆరాధానోత్సవాలు

### బ్రహ్మంగారి ప్రథమ పీఠం,గరిమిరెడ్డి అచ్చమాంబ మఠం,రవ్వలకొండ క్షేత్రాల్లో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



**బనగానపల్లె,ఎప్రిల్ 26నందిపత్రిక** కాలజ్ఞాన తత్వవేత్త ,శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడయాడి కాలజ్ఞానము రచించిన పవిత్ర పుణ్యస్థలమైన బనగానపల్లె పట్టణంలో శ్రీ బ్రహ్మంగారి 333వ ఆరాధానోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి.ప్రతి ఏటా వైశాఖ దశమి రోజున జరిగే బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై మీ వారిని ఈ రోజు స్వామి వారికీ ఉదయంనుంచే సుప్రభాతసేవ, పంచామృతాభిషేకస్త్రోతర శతమాన పూజలు, మహాప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఉమ్మడి కర్నూల్,నంద్యాల,ప్రకాశం,కడప జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆరాధానోత్సవాల్లో ప్రధానంగా పట్టణంలోని శ్రీ వీర బ్రహ్మంగారు గోవులకాపరిగా నివసించిన శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో ఉదయం 9 గంటలకు శ్రీ బ్రహ్మం గారి 333 వ జీవ సమాధి జ్ఞాపిక పతాకాలకు ఆలయ ప్రధాన అర్చకుడు చిరంజీవి ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ పతాకాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి శ్రీ బ్రహ్మంగారు శివలింగ ప్రతిష్ట చేసిన ప్రధమ పీఠం నేలమఠం వద్దకు తీసుకువెళ్లి అక్కడ ఆలయ పీఠాధిపతి శ్రీ శ్రీనివాసచారి,ప్రధాన అర్చకుడు శ్రీ చేతన్ విశ్వకర్మ ఆచారిలు పతాకవిష్కరణ చేసి ధ్వజస్తంభానికి నిలబెట్టారు. శ్రీ బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించిన రవ్వలకొండ క్షేత్రంలో వెలుగు చూసిన బ్రహ్మంగారి గుహలవద్ద భక్తుల పూజలందుకుంటున్న శ్రీ వీరప్పయ్యస్వామి ఆలయంలో

**పీఠాధిపతులు**

శ్రీ శ్రీ జ్ఞానేశ్వరానంద స్వామి

శ్రీ జ్ఞానేశ్వరి మాత వారి ఆధ్వర్యంలో

స్వామి వారికి

పంచామృత అభిషేకం

అష్టోత్తర శతనామావళి పూజ,ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఆరాధానోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు రవ్వలకొండ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిత్యాన్నదాన సత్రంలో అన్నదాన ట్రస్ట్ సభ్యులు ఎస్టీ నాగమునిరాజు, రాయల్ కూల్ డ్రింక్ సుబ్బారాయుడు, రాజారెడ్డి, వెంకటరామిరెడ్డి,సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో, నేలమఠం ప్రధాన అర్చకులు శ్రీ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో, నెలమఠం శ్రీ కాశిరెడ్డినాయన,శ్రీ అచ్చమాంబ మఠం నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానవితరణ చేశారు.

## శ్రీశ్రీశ్రీ మధ్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమము

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ,



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ఉద్యోగ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నందు కమిటీ సభ్యులు లక్ష్మణాచారి,వెంకటరమణాచారి,ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ మధ్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ దేవపూజ ధనుంజయ ఆచారి , శ్రీ విశ్వేశ్వర సహిత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘీయులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది...



# సామాజిక సేవలో ముందుంటాం..

## బిషప్ గోరంట్ల జ్వాన్నేస్

### కర్నూలు డయాసిస్ సాంఘిక సేవా సంస్థ(ఖణుఖూ) ఆధ్వర్యంలో 70మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన బిషప్ గోరంట్ల జ్వాన్నేస్..




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....**సామాజిక సేవలో తామెప్పుడూ ముందుంటామని కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ పేర్కొన్నారు. కర్నూలు నగర శివారులో గల కర్నూలు డయాసిస్ సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం 70మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి, సాధికారత సాధించాలన్నారు.మహిళాభ్యుదయం కోసం తమ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి, సామాజిక, సాంఘిక సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు డయాసిస్ సాంఘిక సేవాసంస్థ డైరెక్టర్ ఫాదర్ తోట జోసఫ్ మాట్లాడుతూ గత 40ఏళు ్లగా కర్నూలు డయాసిస్(క్యాథలిక్) కు చెందిన కర్నూలు డయాసిస్ సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఎన్నో ఉపాధి శిక్షణా కార్యక్రమాలు, బోర్లు, వాటర్ ప్లాంట్స్ లాంటివి ఏర్పాటు చేస్తూ రాయలసీమ అభివృద్ధిలో భాగస్వామ్యులమవుతున్నామన్నారు. బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ కర్నూలు డయాసిస్ బిషప్ గా బాధ్యతలు చేపట్టిన రెండేళ్ల కాలంలో 7బ్యాచ్ లకు ఇప్పటికే కుట్లు, అల్లికలు, బ్యూటీషియన్, సెల్ ఫోన్ రిపేరీ లాంటి రంగాలలో ఉపాధి శిక్షణనిచ్చామన్నారు. త్వరలో కాలానుగుణంగా, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన రంగాలలో సాంకేతిక శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు. అనంతరం మైక్రో క్రెడిట్ ప్రోగ్రాం క్రింద కుట్టు నేర్చుకున్న మహిళలకు కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# కలసపాడులో ఎస్పీజీ చర్చిలో బిషప్ సంతోష్ ప్రసన్నరావుకు ఘన స్వాగతం



**కలసపాడు, ఏప్రిల్ 26: ( నంది పత్రిక ):** కలసపాడు మండలంలోని సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజీ పరిశుద్ధ పేతురు, పరిశుద్ధ పౌలు చర్చిని ఆదివారం కామనూరి సంతోష్ ప్రసన్నరావు గారు సందర్శించారు. ఈ సందర్భంగా డీనరీ చైర్మన్ బండి శామ్యూల్ ఆధ్వర్యంలో చర్చి కమిటీ సభ్యులు బిషప్‌కు ఘన స్వాగతం పలికారు. సిఎస్ఐ నంద్యాల డయాసిస్ తరపున బిషప్ సంతోష్, ఆయన సతీమణి బ్యూల సంతోష్, వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేంద్ర గార్లు ఇటీవల పది రోజుల పాటు ఇంగ్లాండ్ దేశాన్ని పర్యటించి వచ్చారు. ఆధ్యాత్మిక యాత్రను విజయవంతంగా ముగించుకొని డయాసిస్ సెక్రటరీ బైళ్ళ ప్రభుదాస్ గారితో కలిసి కలసపాడు చర్చికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిషప్ సంతోష్ మాట్లాడుతూ ఇంగ్లాండ్‌లోని చారిత్రక చర్చిల నిర్మాణాలు, వాటి విశిష్టత గురించి వివరించారు. అక్కడ నివసిస్తున్న తెలుగు వారి ఆతిథ్యం ఎంతో హృదయపూర్వకంగా ఉందని తెలిపారు. అలాగే "నంద్యాల డయాసిస్ ఆఫ్ హోలీల్యాండ్"గా ప్రసిద్ధి చెందిన కలసపాడు ఎస్పీజీ చర్చికి త్వరలోనే మరిన్ని సదుపాయాలు కల్పిస్తామని బిషప్ హామీ ఇచ్చారు. తదనంతరం చర్చి కమిటీ సభ్యులు బిషప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగమల ఆశిష్ గాబ్రియేల్, అక్కిదాసరి జాన్సన్ విజయ్ కుమార్, బత్తుల కిషోర్ వినయదాస్, పెద్దిటీ సైమన్ సత్యబాబు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కలసపాటి రత్నరాజు, బత్తుల డేవిడ్, నాగదాసరి రవి క్రీస్తుదారి, కారు జె ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# అనారోగ్యాన్ని జయించిన సీనియర్ నాయకుడు వావిళ్ళ రమణయ్యను పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**కలసపాడు, ఏప్రిల్ 26 ( నంది పత్రిక ):** కలసపాడు మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన రాజకీయ సీనియర్ నాయకుడు వావిళ్ళ రమణయ్య ఇటీవల అనారోగ్యంతో అపోలో హాస్పిటల్లో చికిత్స పొందారు. చికిత్స అనంతరం పూర్తిగా కోలుకొని స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి చింతలపల్లిలోని వారి నివాసానికి వెళ్లి రమణయ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రమణయ్య కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. మాజీ మండలాధ్యక్షురాలు మీనా కుమారి, వారి కుమారుడు డాక్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా రమణయ్య తన గత రాజకీయ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన పూర్తిగా కోలుకొని మునుపటిలా సాధారణ జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన.



**సిరివెళ్ల (నంది పత్రిక):**సిరివెళ్ల మండల పరిధిలోని గున్నంపాడు గ్రామంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 20వఆరాధన ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుధాకర ఆచారి ఆధ్వర్యంలో రమేష్ ఆచారి మల్లేశ్వరి కుటుంబ సభ్యులు మరియు వీర బ్రహ్మాచారి దంపతులు,శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన ఉత్సవాలకు హాజరైన భక్తులకు ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన వసతి కల్పించారు. తధానంతరం ఉత్తమ మూర్తికి గ్రామ పురవీధులకుండా ఉత్సవం నిర్వహించారు, అలాగే రాత్రి భజన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గున్నపాడు గ్రామ పెద్దలు మరియు గాజులపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త పుల్లారెడ్డి, నిర్మాణ కర్త రామ సుబ్బారెడ్డిపాల్గొన్నారు.

# మహిళల సంరక్షణ కొరకు శక్తి టీమ్లు




**నంద్యాల క్రైమ్ . ఏప్రిల్ 25 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ నందు ఎన్జీవోస్ కాలనీ లోని దీ నంద్యాల బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ కి వచ్చినటువంటి విద్యార్థినిలు మరియు విద్యార్థులకు నంద్యాల జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మంద జావలిఐపీఎస్ మరియు నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయరాములు,నంద్యాల రెండో పట్టణ సిఐ అశ్రామ్ భాష నంద్యాల రెండో పట్టణ ఎస్ఐ మరియు మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సబ్ డివిజనల్ శక్తి టీం సభ్యులు పాల్గొనడం జరిగినది.నేటి సమాజంలో మహిళలకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఇస్తున్నటువంటి ప్రాధాన్యత గురించి వారికి వివరిస్తూ మహిళల సంరక్షణ కొరకు శక్తి టీమ్లను ఏర్పాటు చేయడం మరియు మహిళలకు తమ సంబంధించిన ఫోన్లలో శక్తి యాప్ లను ఏర్పాటు చేయడం ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ వన్ వన్ టూ సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 నేటి సమాజంలో ఆడపిల్లలు పుట్టిన మగ పిల్లలతో సమానంగా తల్లిదండ్రులు చూసుకుంటున్నారు కాబట్టి తల్లితండ్రుల ఆలోచనలకు తగ్గట్టు అమ్మాయిలు కూడా తయారు కావాలని అన్నారు.అనవసరమైన వీడియోకాలను ఫోన్లో ఎత్తకపోవడం మరియు మీకు సంబంధించిన ఫోటోలను ఏ ఒక్కరి కి సెండ్ చేయడం రేపొద్దున వచ్చే అనర్థాలకు మీరే కారణం అవుతారు.నేటి సమాజంలో ఆడపిల్లలు దేనిలో తక్కువ కాదు ఈరోజు కష్టపడి చదువుతే రేపొద్దున వచ్చే జీవితము చాలా మంచిగా ఉంటుందని,చదువు అనేది ఎంత కసిగా చదివితే రేపు పొద్దున మీ జీవితాలు అంతా సుఖంగా ఉంటాయని అనవసరమైన గలాటాలలో గాని మరియు యు టీచింగ్ లలో గాని మరియు ఏదైనా సమస్యల్లో గానీ ఉంటే ఉద్యోగాలు రావడం చాలా కష్టం ,ప్రతి ఒక్కరు మీ యొక్క సామర్థతను మీకు జీవితం సాఫల్యం మవుతుందని కృషి పట్టుదల మీలోని ఆవేశాలను ఎప్పుడైతే బయటపెట్టాలని అనుకుంటారో ఆ రోజు మీరు జీవితంలో ఒక మంచి వ్యక్తిగా ఒక మంచి కొడుకుగా ఒక మంచి భర్తగా ఒక మంచి తండ్రిగా జీవితంలో సక్సెస్ చూస్తారని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటం మంచిదని,నేటి సమాజంలో ఏ ఒక్కరు ఎవరికీ నమ్మకూడదని అమ్మాయిలు ఏదైనా దూరప్రాంతాలకు పోటీ పరీక్షలకు వెళ్ళినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా హెడ్ క్వార్టర్లలో సఖివన్ స్టాప్ సెంటర్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏర్పాటు చేసిందని వాటిని ఉపయోగించుకొని మీరు రక్షణ పొందగలరని,అక్కడ ఏర్పాటు చేసినటువంటి అవేర్నెస్ ప్రోగ్రాం నందు అధికారులు పిల్లలకు అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా తెలపడం జరిగినది.




# ప్రభుత్వంమేమద్దతు ధరతో కొనుగోలు చేయాలి.. సి.పి.ఐ.(ఎం.ఎల్) లిబరేషన్, జిల్లా కార్యదర్శి పిక్కిలి. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు .

**జూపాడుబంగ్లా: ఏప్రిల్ :26: (నంది పత్రిక )** మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఉల్లి పంటను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉల్లిపంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో మునిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు ధర 600 రూపాయలు ప్రకటించిందని చెబుతున్న మార్కెట్ యార్డులో రైతులు ఉల్లి పంటను దళారులు కేవలం రూ 400 కు మాత్రమే క్వింటాలు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ అధికారులు జిల్లా కలెక్టర్ ,పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే ఉల్లి రైతులను మార్కెట్లో అమ్ముకోవడానికి వీలుగా మద్దతూ ధర ప్రకారం కొనుగోలు చేయని వారి పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు బ్యాంకు రుణాలను రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షములో ఉల్లి రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళ రైతు,రమణమ్మ, ప్రశాంతి,సురేంద్ర,అన్వేష్,ఉషనమ్మ ,పకిరమ్మ,మద్దమ్మ పాల్గొన్నారు.



# గుండెపోటు తో ఉపాధ్యాయుడు మృతి



**అవుకు ఏప్రిల్ 26నందిపత్రిక** అవుకు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వనముగాళ్ళ ముఖేష్ గుండెపోటుతో మృతి చెందారు. అవుకు ఏపీ మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో కుప్పకూలారు. కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. ముఖేష్ మృతి పట్ల కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు సంతాపం తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) రేపు (సోమవారం) ఉదయం 9:30 గంటలకే ప్రారంభం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం తొమ్మిదిన్నర గంటలకే (9.30) ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఒక ప్రకటనలో తెలిపారు..ఎండల తీవ్రత దృష్ట్యా, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం తొమ్మిదిన్నర గంటలకే (9.30) నిర్వహించి, ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు కూడా ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల నిర్మాణం వేగవంతం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డులో చేపడుతున్న బయోమైనింగ్ పనులు పూర్తి అయిన వెంటనే, సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆదివారం మున్సిపల్, ప్రజా ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఆయన గార్గేయపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ పనులను పరిశీలించారు.గార్గేయపురంలో డంప్‌యార్డులో 56 ఎకరాల్లో చేపడుతున్న బయోమైనింగ్ ప్రక్రియను వచ్చే నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అలాగే, 15 ఎకరాల్లో వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, 8 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ మేనేజ్మెంట్ ప్లాంట్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఇంకా అవసరమైన అదనపు భూమిని గుర్తించి కేటాయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న 3.5 లక్షల టన్నుల చెత్త శుద్ధీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, పబ్లిక్ హెల్త్ ఎంఈ గుర్రప్ప యాదవ్, డీసీపీ వెంకటరమణ, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సర్వేయర్ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో పాఠశాల కారస్పాండెంట్ మృతి



**బనగానపల్లె ఏప్రిల్ 26నందిపత్రిక** బనగానపల్లె పట్టణం పెండేకంటి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఎస్ వి చైతన్య స్కూల్ కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి గుండెపోటు తో ఆదివారం మృతి చెందారు. అవుకు మండలం వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిచారు.

# చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు లక్ష రూపాయల చందా



**బనగానపల్లె ఏప్రిల్ 26నందిపత్రిక** నందవరంశ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి బెంగుళూరు వాస్తవ్యులు బొమ్మిశెట్టి చిన్న చౌడయ్య వారి ధర్మపత్ని శ్రీ. శే లక్ష్మీదేవి వారి కుమారుడు బొమ్మిశెట్టి పద్మాకర్ ధర్మపత్ని మాధవి లత మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 1,00,000/- రూ ( ఒక లక్ష రూపాయలు) చందాను ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.

# స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి రిజిస్టర్ చేసుకోవాలి





## తిరుపతి మెడికల్ కళాశాల సర్కిల్ నుండి ఎస్వీయూ వరకు స్వీయ గణన 5కే రన్

**తిరుపతి,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి రిజిస్టర్ చేసుకోవాలని డి ఆర్ ఓ జి.నరసింహులు పేర్కొన్నారు.ఆదివారం ఉదయం స్వీయ గణన పై తిరుపతి మెడికల్ కళాశాల వివేకానంద సర్కిల్ నుండి ఎస్ వి యూనివర్సిటీ వరకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని డి ఆర్ ఓ టిటిడి బోర్డు చైర్మన్ పనబాక లక్ష్మీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో కలసి జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, ఎస్ పి ఎల్.సుబ్బారాయుడు ల ఆదేశాలతో స్వీయ గణన ప్రాముఖ్యత పై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 5కే రన్ నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 5ఖ రన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భారత జనగణన 2027లో భాగంగా రెండు దశల్లో జనగణన ప్రక్రియ జరుగుతుందన్నారు. మే 1వ నుంచి 30వ తారీఖు వరకు ఎన్యుమరేటర్ ద్వారా ఇంటింటికి వెళ్లి ఇళ్ల గణన చేపట్టడం జరుగుతుందని, 2027 ఫిబ్రవరిలో జనాభా గణన జరుగుతుందన్నారు. ఇళ్ల గణనలో భాగంగా, దేశంలో మొట్టమొదటిసారిగా 'స్వీయ గణన' (గావశ్రీట-జుఅబఎవతీఖ్అశీఅ) అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. స్వీయ గణన డిజిటల్ విధానం లో మొబైల్ ద్వారా ఇంటి వివరాలను నమోదు చేసుకోవాలని, నమోదు అనంతరం రిజిస్ట్రేషన్ నంబర్ ఇవ్వబడుతుందన్నారు. ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ రిజిస్ట్రేషన్ నంబర్ చెబితే, వారు ఆ వివరాలను సరిచూసి అప్రూవ్ చేస్తారన్నారు. వివరాలను ఎడిట్ చేయాలన్నా ఎన్యుమరేటర్ ల ద్వారా సరిచూసుకుని అప్ డేట్ చేసుకోవచ్చున్నారు. టి టి డి బోర్డు మెంబర్ మాట్లాడుతూ స్వీయ గణన పై అవగాహన కల్పించే విధంగా 5ఖ రన్ నిర్వహించడం జరిగిందన్నారు. స్వీయ గణన ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరూ గుర్తించి డిజిటల్ విధానం లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. 5కే రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న డి.సికిందర్ కు రూ.5వేలు, రెండవ బహుమతి గెలుచుకున్న భగవత్ కు రూ.3 వేలు, మూడవ బహుమతి గెలుచుకున్న డి.సింధూర్ కు రూ.2 వేలు నగదు బహుమతిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించారు.

ఈ కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కమిటీ చైర్మన్ సదాశివ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ సురేష్, స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 26:** బండి ఆత్మకూరులో ఆదివారం రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూమతంలో ఆర్యవైశ్య సమాజం భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ. ఆర్యవైశ్యులు వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆర్య వైశ్యులు వాసవి మాతను ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవి మాత 102 జంటలతో కలిసి అహింసా మార్గంలో ఆత్మార్పణ చేసుకున్న స్మారక దినోత్సవం నిర్వహించారు. వాసవి మాత ఆత్మార్పణ, స్త్రీ ఆత్మగౌరవానికి అహింసకు ప్రతీకగా నిలుస్తుందని ఆర్యవైశ్యులు నమ్ముతారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరులో వాసవి మాత ప్రెస్ క్లబ్ అధ్యక్షురాలు గుండా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో భీమిశెట్టి భార్గవి నిర్మల దేవి గుండా సునీత అద్వర్యంలో పూజలు నిర్వహించారు. అష్టోత్రవం, కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి వాసవి మాత పట్ల తమ భక్తీని చాటుకున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏప్రిల్ 27వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు.

# ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 26 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ విశ్వరూప కాలనీలో వెలసిన శ్రీ కాళికా మాత ఆలయ ఆవరణలో కొలువైన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, మరియు పడకండ్ల వకులా నది వద్ద వెలిసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ దశమి ఆదివారం సందర్భంగా ఆరాధన మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కోట రామయ్య ఆధ్వర్యంలో మరియు సభ్యులు సహకారంతో ఆరాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నంద్యాలలో వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం..

## ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 26 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఒకటో వార్డు పి.వి. నగర్‌లో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో మాజీ శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య రథోత్సవాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని పేర్కొన్నారు. స్వామివారి కృపాకటాక్షాలు నంద్యాల నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.వి. నగర్ వార్డు ప్రజలు, భారీ సంఖ్యలో భక్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొని రథాన్ని లాగారు. భక్తుల రాకతో వార్డు పరిసరాలన్నీ కోలాహలంగా మారాయి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మునయ్య కన్నమ్మ ఎర్రన్న మరియు వైసీపీ నాయకులు వార్డు ప్రజలు భక్తులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలో చల్లా శ్రీలక్ష్మి



**కొలిమిగుండ్ల ఏప్రిల్ 26నందిపత్రిక** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన, గువ్వల వెంకటేశ్వర రెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి స్వర్గీయ ఎమ్మెల్సీ శ్రీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి శ్రీ చల్లా శ్రీలక్ష్మి హాజరై, నూతన వధూవరులైన అఖిల లక్ష్మీ నవీన్ కుమార్ రెడ్డి, లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో చల్లా రాజ్యాభిషేక రెడ్డి, చల్లా జూ"ని రామకృష్ణారెడ్డి, చల్లా శ్రీలక్ష్మి అనుచరులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

## ఇంచార్జి డిఆర్ఓ వెంకటపతి

**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ ఏప్రిల్ 26:నంది పత్రిక** ఈ నెల 27 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని ఇంచార్జి డి ఆర్ ఓ వెంకట పతి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.లి

అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనశీయఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 27 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారులి

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.-

# ప్యాపిలి మండలంలో కోడి పందేలపై పోలీసుల పంజా: ఐదుగురు అరెస్ట్



**నంది పత్రిక -ప్యాపీలి** ప్యాపిలి మండలం పోతుదొడ్డి గ్రామ సమీపంలో సాగుతున్న కోడి పందేల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీగా వాహనాలను, పందెం సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఆదివారం ఎస్సై నాగార్జున విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం పోతుదొడ్డి గ్రామ పరిసరాల్లో కోడి పందేలు జరుగుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి పందెం స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసులను చూడగానే పందెం రాయుళ్లు చెల్లాచెదురుగా పరుగులు తీశారు.ఈ దాడుల్లో పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో:

పెనుగొండ రవికుమార్ (32) మునుగుల రామాంజనేయులు (38)

నాగప్ప మతాకుల రామకృష్ణ (30) మరొకరు ఉన్నారు.

ఘటనా స్థలం నుండి పోలీసులు 08 మోటార్ బైక్‌లు 04 కోడి కత్తులు

03 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల రాకను గమనించి సుమారు ఐదు గ్రామాలతో పాటు డోన్ పట్టణానికి చెందిన పలువురు నిందితులు అక్కడి నుండి తప్పించుకున్నారు. పోతుదొడ్డి, కలచట్ల, మెట్టుపల్లి, గోసనపల్లి, లక్ష్మిపల్లి గ్రామాలకు చెందిన సురేశ్, రవి, నాగరాజు, రాములతో పాటు డోన్ పట్టణానికి చెందిన యెరుకలి నాగరాజు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని, జూదక్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడుకు బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది ::కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ - 2025 ఆవార్డును కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అందుకోవడం రాష్ట్రానికి గర్వకారమని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఆదివారం వారు వారి గృహం నుంచి పత్రికల వారితో మాట్లాడుతూ బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ - 2025 ఆవార్డును సాధించిన చంద్రబాబు నాయుడు శు భాకాంక్షలు తెలియజెశారు. అభివృద్ధి, పారదర్శక పాలన, పెట్టుబడుల ఆకర్షణలో చంద్రబాబు తీసుకున్న సంస్కరణలు ఈ అవార్డు ద్వారా గుర్తింపు పొందినట్ల యిందని అన్నారు. ఎకనామిక్ టైంస్ వంటి ప్రముఖ ఆర్ధిక పత్రిక ఈ అవార్డును ప్రధాన చేయడం ప్రత్యేకతను పెంచిందని, గతంలో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసి హైదరబాద్ కు అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్ళిన చంద్రబాబు నాయకత్వం దేశానికి మార్గదర్శకంగా నిలించిందని గుర్తు చేశారు. ఈ అవార్డు దూరద్రుష్టి , పరిపాలనా నైపుణ్యానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో తీసుకుంటున్న నిర్ణయాలు , భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.



# కమలాపూర్ కాంగ్రెస్ శ్రేణుల సమరోత్సాహం: పార్టీ బలోపేతానికి కార్యకర్తల తీర్మానం

**కమలాపూర్, ఏప్రిల్ 26 :**కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ భేటీ కొనసాగింది. నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ప్రజలతో మమేకమై, నిరంతరం శ్రమిస్తున్న తీరును పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా కొనియాడారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా, నియోజకవర్గంలో పార్టీ విజయకేతనం ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఏ విధంగా విస్తృతంగా తీసుకువెళ్లాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి ఇంటికీ చేరవేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, ఇందుకు సంబంధించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కలిసికట్టుగా సహపంక్తి భోజనం చర్చల అనంతరం కార్యకర్తలందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు సమిష్టిగా, కలిసికట్టుగా పనిచేస్తామని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా తీర్మానించాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సయ్యద్ అంకుస్, సీనియర్ నాయకులు పెరుమాళ్ళ పరశురాములు, చందుపట్ల నరసింహారెడ్డి, సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ చేరాల రోహిత్, వార్డు మెంబర్లు పుల్ల ఐలయ్య, గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి, మత్స్య పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు మౌటం రమేష్, నాయకులు పుల్ల శోభన్ బాబు, వెంగళ విజయ్, గుంపుల అశోక్, గంధసిరి నరేష్, రవి, రాజేష్,నాగరాజు, గంధసిరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**డీజిల్ కొరత ఉందన్న అవాస్తవాలు వ్యాప్తితో ప్రజలు భయాందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి**

**ధాన్యం సేకరణ లారీలకు, ఆక్వా చెరువులకు అవసరాలకు సరిపడా డీజిల్ అందించాలి**

**డీజిల్ కొరతపై అత్యవసరంగా జిల్లా కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యేలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**





**ఏలూరు, బ్యూరో చీఫ్ ఏప్రిల్, 26 :నంది పత్రిక** ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలో డీజిల్ కొరత అంశంపై జిల్లా కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ జిల్లాలో డీజిల్ కొరత ఉందని మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని, ప్రజల అవసరాలకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ప్రజలకు అందుబాటులో ఉంచి ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బంకులలో సరిపడా డీజిల్ నిల్వలు ఉన్నాయని ప్రజలకు తెలియజేసి, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా చూడాలన్నారు. ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులతో సమన్వయము చేసుకుని జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఏ బంక్ లోనూ పూర్తి నిల్వలు అయిపోకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ఆయిల్ కంపెనీలలో మాట్లాడి, జిల్లా అవసరాల మేరకు ఆయిల్ సరఫరాలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి నుండి కూడా ఆయిల్ నిల్వలు పక్కదారి పట్టకుండా నిఘా పెట్టాలన్నారు. డీజిల్ కొరత ఏర్పాటుడుతుందనే ప్రజలు పెద్దమొత్తంలో డీజిల్ కొనుగోలు చేయకుండా వారికి అవగాహన కలిగించాలన్నారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలను ఖండిస్తూ ప్రకటనలు జారీ చేయాలనీ, . అవసరానికి తగిన విధంగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇదే సమయంలో, డిమాండ్‌కు అనుగుణంగా నిరంతర సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారధి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో అవసరాల మేరకు డీజిల్ ను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో డీజిల్ కు ఎటువంటి కొరతా లేదన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో డీజిల్ కొరతపై వస్తున్న ప్రచారం నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు లోనవుతూ పెట్రోల్ బంకుల వద్ద అధిక సంఖ్యలో చేరుతున్నారని పేర్కొన్నారు. అవసరం లేకపోయినా డీజిల్‌ను నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందని చెప్పారు. అయినప్పటికీ డిమాండ్ మేర సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సగటున రోజుకు 365 కిలో లీటర్ల డీజిల్ వినియోగం జరుగుతున్నదని, డీజిల్ కొరత వస్తుందన్న వదంతులతో గత వారం రోజులుగా 10 నుండి 20 శాతం అధికంగా కొనుగోళ్లు పెరిగాయని, అందుకు అనుగుణంగా సరఫరా ను కూడా పెంచామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు జిల్లాలో ఎటువంటి కొరత లేదని మంత్రికి స్పష్టం చేశారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి ), చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ లు మాట్లాడుతూ డీజిల్ నిల్వలు ఐపోతున్న బంకులు వివరాలు ముందుగానే తెలుసుకుని వాటికి డీజిల్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమ ప్రాంతంలో ప్రస్తుత రబీలో ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలకు ఎటువంటి డీజిల్ కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా ఆక్వా రైతులకు అవసరాలకు సరిపడా డీజిల్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధి జగదీష్ , హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి మహేష్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధి సూర్య లు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో గత వారంరోజులుగా సాధారణం కన్నా 10 నుండి 20 శాతం మేర అధికంగా డీజిల్ సరఫరాను చేస్తున్నామన్నారు. డిమాండ్ ను అనుసరించి పెట్రోల్, డీజిల్ సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు



## ఆళ్లగడ్డ లో ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 26 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవిశెట్టి హరీష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారి శాలను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు 108 కళాశాలతో స్థానిక శివాలయం నుండి నీటిని ఊరేగింపుగా తీసుకొని వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక మార్గదర్శక సలహా కేంద్రాన్ని ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 26,నంది పత్రిక** జిల్లాలో కొత్తగా పరిశ్రమలను స్థాపించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సమగ్ర సహాయం అందించేందుకు ప్రతి సోమవారం ప్రత్యేక మార్గదర్శక, సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు ఈ కేంద్రం ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు భీమవరం కలెక్టరేట్ కార్యాలయంలోని వశిష్ట సమావేశ హాలులో పనిచేస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలనుకునే వారికి అవసరమైన మార్గదర్శకాలు, అనుమతులు, సర్టిఫికెట్లు, సబ్సిడీలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు ఈ సమయంలో అందుబాటులో ఉంటారన్నారు. అలాగే జిల్లాలో పరిశ్రమల స్థాపన ప్రక్రియను సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ "ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్" ఏర్పాటు చేయబడిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన లైసెన్సుల జారీని వేగవంతం చేయడానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ అధికారులు కూడా ఈ కేంద్రంలో పాల్గొని అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన అన్ని సేవలను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని, మధ్యవర్తుల వద్దకు వెళ్లి అనవసరమైన కాలయాపన, ఖర్చులు చేయవద్దని సూచించారు. ఏ విధమైన పరిశ్రమ యూనిట్ స్థాపనకైనా అవసరమైన అనుమతులు, సర్టిఫికెట్లు, సబ్సిడీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ కేంద్రం సమగ్రంగా సహాయం చేస్తుందని, జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వెల్లడించారు.

## ఏప్రిల్ 27న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26, నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమాన్ని ఈ సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ పత్రికావ్యవస్థతో నే సాధ్యం





**పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెడతాను**

**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**రంప చోడవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** ప్రజాస్వామ్యంలో పారదర్శక పాలన పరిరక్షణ బాధ్యత పాత్రికేయ సమాజంతోనే సాధ్యమని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రంప చోడవరం ఆర్ పి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా జర్నలిస్టుల తొలి మహాసభను జిల్లా నాయకత్వం అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు పాత్రికేయ యూనియన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రజా సమస్యల పరిష్కార వారధిగా ఉండే బాధ్యతాయుతమైన నిర్వహణ చేసే వ్యవస్థే పాత్రికేయ రంగం అన్నారు. ఒక వైపు ప్రజా సమస్యల కోసం మరో వైపు ప్రభుత్వ శాఖల కార్యనిర్వహణ పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సక్రమంగా పరిపాలన సాగించేందుకు దోహద పడే కోణంలో విలేఖరులు పాత్ర అత్యంత కీలకమన్నారు. మెరుగైన సమాజం కోసం పాటుపడే పాత్రికేయుల సమస్యలు సైతం మన్యంలో అనేకం అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం సంబధిత ఉన్నతాధికారులతోనూ, ప్రభుత్వం దృష్టిలో పెట్టి న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ సభ్యులు ఆమెను దుస్సాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు.

కార్యక్రమంలో రంప చోడవరం మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి , తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, అనూప్ ఒకేషనల్ కళాశాల చైర్మన్ చీకట్ల ఆశీర్వాదం, గిరిజన సంఘం నాయకులు లోత రామారావు, పాత్రికేయ యూనియన్ నాయకులు చోడిశెట్టి సుబ్బారావు, రామరాజు,

శివ, కేశవరపు చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దంగేటి సత్తిబాబు, జనసేన మహిళా విభాగ నాయకులు పాతర సీతామహాలక్ష్మి, తెదేపా మాజీ మండల పార్టీ అధ్యక్షులు కారం సురేష్ బాబు, అధిక సంఖ్యలో పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాలో డ్రై అవుట్‌లెట్లు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** జిల్లాలో డీజిల్ కొరత కారణంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమగ్రంగా, సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో డీజిల్ సరఫరా పరిస్థితిపై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు రోజుకు సుమారు 3 లక్షల లీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం 4.5 లక్షల లీటర్ల వరకు సరఫరా జరుగుతోందని వివరించారు. అందువల్ల డీజిల్ కొరతపై ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయ మరియు ఆక్వా రంగాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు అవసరమైన డీజిల్‌ను గ్రామ స్థాయి విఆర్‌వోల ద్వారా కూపన్ల రూపంలో అందజేస్తున్నామని, ఈ కూపన్ల ఆధారంగా సమీపంలోని పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ పొందవచ్చని సూచించారు. రైతులు అవసరానికి అనుగుణంగా మాత్రమే డీజిల్ వినియోగించుకోవాలని, నిల్వ చేసుకునే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. డీజిల్‌ను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెట్రోల్ బంకుల యాజమాన్యాలు వినియోగదారులకు మాత్రమే డీజిల్ సరఫరా చేయాలని, అధిక పరిమాణంలో విక్రయాలు చేయరాదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. విఆర్‌వోలు, రెవెన్యూ అధికారులు, సివిల్ సప్లైస్, పోలీస్ శాఖల సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఎక్కడా డ్రై అవుట్‌లెట్లు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, సరఫరా గొలుసును బలోపేతం చేయడం ద్వారా సమస్యను పూర్తిగా నివారించనున్నామని తెలిపారు.ప్రజలు అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, అవసరానికి మించి డీజిల్ కొనుగోలు చేయకుండా సహకరించాలని కోరారు. జిల్లాలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## అజారుద్దీన్, కోదండరాంలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిన గవర్నర్... ఊపిరి పీల్చుకున్న కాంగ్రెస్ సర్కారు!

తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రొఫెసర్ ఎం. కోదండరాంలను గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదివారం నామినేట్ చేశారు. ఈ నియామకాలు కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల తుది తీర్పునకు లోబడి ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. డి. రాజేశ్వర్ రావు, ఫారూఖ్ హుస్సేన్‌ల పదవీకాలం 2023 మే 27న ముగియడంతో ఏర్పడిన ఖాళీలను వీరితో భర్తీ చేశారు.

ఈ నియామకం ముఖ్యంగా మంత్రి అజారుద్దీన్‌కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఊరటనిచ్చింది. 2025 అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏప్రిల్ 30లోగా చట్టసభకు ఎన్నిక కావడం తప్పనిసరి.

# జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరత లేదు :

## జాయింట్ కలెక్టర్ టీ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 26,నంది పత్రిక .** జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఎట్టి పరిస్థితుల్లోనూ లేదని, ప్రజలు, ముఖ్యంగా రైతులు మరియు వాహనదారులు అవసరాలకు మించిన నిల్వలు చేసుకునే ప్రయత్నాలు చేయవద్దని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. భీమవరం పట్టణంలోని డి మార్ట్ సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంకును ఆదివారం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులు, వినియోగ విధానం వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. బంకులో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఆయన నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా జరుగుతోందని, ఎటువంటి కొరత లేదని తెలిపారు. కొందరు డీజిల్ కొరత ఉందనే అపోహతో అవసరానికి మించి నిల్వ చేసుకునేందుకు ప్రయత్నించడం గమనించబడిందని, అలాంటి చర్యలు మార్కెట్‌లో కృత్రిమ కొరతకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. వ్యవసాయం మరియు మత్స్య రంగాలకు అవసరమైన డీజిల్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణలోకి తీసుకుంటోందని, సంబంధిత శాఖలైన వ్యవసాయ మరియు మత్స్య శాఖ అధికారులు రైతుల అవసరాలను అంచనా వేసి కూపన్లు జారీ చేస్తున్నారని తెలిపారు. ఆ కూపన్ల ఆధారంగా మాత్రమే డీజిల్ సరఫరా జరగాలని ఆయిల్ బంక్ యజమానులకు ఆదేశించారు. అలాగే, డీజిల్‌ను క్యాన్లు, ప్లాస్టిక్ డబ్బాలు వంటి అనధికారిక పాత్రల్లో నిల్వ చేసుకునేందుకు విక్రయించరాదని స్పష్టం చేశారు. ఇది భద్రతా పరంగా ప్రమాదకరమేకాకుండా, అనవసర నిల్వలకు దారితీస్తుందని చెప్పారు. పెట్రోల్ బంక్ యజమానులు వినియోగదారులకు సకాలంలో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా డీజిల్ కోసం వచ్చే వాహనాలను ఎక్కువసేపు క్యూ లైన్‌లో ఉంచకుండా వేగంగా సరఫరా చేయాలని సూచించారు.



అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి సరఫరా ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, జిల్లా అవసరాలకు తగినంతగా పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు, సరఫరా అందుబాటులో ఉన్నాయని ఆయన మరొక్కసారి భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో జాయింట్ కలెక్టర్ వెంట డీఎస్ఓ ఎన్.సరోజ, సివిల్ సప్లైస్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# స్వీయగణన పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**ఆన్లైన్ ప్రక్రియ చాలా సులువు, ప్రతీ ఒక్కరూ స్వీయగణన చేసుకోవాలి**

**స్వీయగణనపై అవగాహనకై ఏలూరులో 5కె రన్ ప్రారంభించి అధికారులు, ప్రజలతోకలిసి రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**

**వాహనదారులకు, బస్సు ప్రయాణీకులు ప్రతీ ఒక్కరినీ కలిసి స్వీయగణనపై అవగాహన కలిగించిన కలెక్టర్**




**ఏలూరుబ్యూరో చీఫ్ , ఏప్రిల్, 26 నంది పత్రిక** స్వీయ గణనపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. స్వీయగణనపై అవగాహనకై ఆదివారం ఏలూరులోని ఇండోర్ స్టేడియం నుండి 5కె రన్ ను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. 5కె రన్ ఏలూరులోని ఇండోర్ స్టేడియం నుండి శాంతినగర్ వరకు మరియు తిరిగి ఇండోర్ స్టేడియం వరకు సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ 16వ జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈనెల 30వ తేదీ వరకు ప్రజలకు హ్ట్ట్ప్స్://సె.సెన్సుస్.గొవ్.ఇన్ పోర్టల్ ద్వారా స్వీయ గణనకు అవకాశం కల్పించిందన్నారు. వెబ్సైటు కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల పేరు, చిరునామా, గృహం, విద్యుత్, త్రాగునీరు వంటి ప్రాథమిక సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, అనంతరం ఒక యూనిక్ కోడ్ వస్తుందన్నారు. జనగణన సిబ్బంది గణన సమయంలో ఇంటికి వచ్చినప్పుడు ఆ యూనిక్ కోడ్ సహాయంతో మిగిలిన వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్వీయగణన ఆన్లైన్ ప్రక్రియ చాలా సులువు అని, ప్రతీ ఒక్కరూ స్వీయగణన చేసుకోవాలన్నారు. స్వీయ గణన నమోదు పూర్తిగా స్వచ్ఛందమని అన్నారు. జాతీయ స్థాయి కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ నమోదు ప్రక్రియ వల్ల ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని లేదా ప్రయోజనాలు ఆగిపోతాయనే అనుమానాలు వద్దని స్పష్టం చేశారు. ఇది పూర్తిగా దేశ,రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమమని వివరించారు. సదరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, డ్వాక్రా సంఘాల మహిళలు, కూడా హ్ట్ట్ప్స్://సె.సెన్సుస్.గొవ్.ఇన్ పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ అధికారులు ఈ జాతీయ స్థాయి కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, . అన్ని జనాభా సమూహాలను లక్ష్యంగా చేసుకుని గణన పూర్తి చేయడానికి మరియు ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి, స్వీయ గణనపై ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. 5కె రన్ లో రోడ్డుపై ప్రజలకు, ఆటో డ్రైవర్లు, వాహనదారులను ఆపి స్వీయగణన గురించి కలెక్టర్ తెలియజేసారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణీకులను కలిసి స్వీయగణన గురించి కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, ఆర్డీఓ కిషోర్, మున్సిపల్ కమిషనర్ ఏ. భానుప్రతాప్, డిఎంహెచ్వో డా. శోభ, ఎంఆర్ఓ, డిఈఓ వెంకటలక్ష్మమ్మ , డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, , సెట్వెల్ సిఈఓ ప్రభాకర్, డిసిపీఓ సూర్య చక్రవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఐసిడిఎస్ పిడి శారద, డిఆర్డిఎ పిడి విజయలక్ష్మి, , మెప్మా పీడీ రాజబాబు,, , డిఎం సివిల్ సప్లై శివరామమూర్తి,,డిఎస్డిఓ అజీజ్, ప్రభృతులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళ కళ లాడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**స్వామివారి దర్శనాలకు, భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి**

**శ్రీ శ్రీ శ్రీ వెంకటాచల స్వామి, శ్రీదేవి,భూదేవి,గోదాదేవి, పరివార దేవతా మూర్తుల,నూతన విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట, మహోత్సవంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**

**ఏలూరుబ్యూరో చీఫ్ ఏప్రిల్ 26: నంది పత్రిక** ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో శ్రీ శ్రీశ్రీ వెంకటాచల స్వామి, శ్రీదేవి, భూదేవి, గోదాదేవి, పరివార దేవతా మూర్తుల. నూతన విగ్రహ,ధ్వజస్తంభ ప్రతిష్ట మహా కుంభాభిషేక, మహోత్సవంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి పూర్ణకుంభంతో భాజా బజంత్రీలు,మేల తాళలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు,ఆలయ పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసి,మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు మంత్రిని ఘనంగా సత్కరించారు. స్వామివారి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళ కళలాడి,దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్టంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని ఆ భగవంతుణ్ణి ప్రార్ధించానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ శాఖలు అధికారులు, ఆలయ పాలకవర్గం సభ్యులు,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ నాయకులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో రాబోయే 48 గంటల పాటు ఎలాంటి విద్యుత్ కోతలు ఉండవు, ఆక్వా రైతులు ఆందోళన చెందవద్దు

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు.**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** గత మూడు రోజులుగా రాష్ట్రంలోని నాలుగు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ కోతలు (ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్‌లు) అమలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. అయితే ప్రస్తుతం మూడు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి తిరిగి ప్రారంభమైందని, దీంతో విద్యుత్ సరఫరా మళ్లీ సాధారణ స్థితికి చేరుకుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే 48 గంటల పాటు జిల్లాలో ఎలాంటి విద్యుత్ కోతలు లేదా ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్‌లు ఉండవని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ కోతలు అవసరమైతే, వినియోగదారులకు కనీసం ఒక రోజు ముందుగానే సమాచారం అందజేయబడుతుందని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, ముఖ్యంగా ఆక్వా రైతులు, అవసరానికి మించి డీజిల్ కొనుగోలు చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో డీజిల్ సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉందని, ఎలాంటి కొరత లేదని తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# డీలిమిటేషన్ పేరుతో దక్షిణాదిపై కేంద్రం కుట్ర

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) పేరుతో దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కాలని చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భువనగిరి సిపిఐఎం కమిటి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి జాంగిర్, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనాభా నియంత్రణ పాటించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు డీలిమిటేషన్ ఒక శాపంగా మారబోతోందనీ , జనాభాను విచ్చల విడిగా పెంచిన ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెంచి, నిబంధనలు పాటించిన దక్షణాది రాష్ట్రాల సీట్లు తగ్గించడం అంటే. అభివృద్ధిని అగౌరవపరచడమే అన్నారు .ఇది ముమ్మాటికీ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ అస్తిత్వంపై కేంద్రం చేస్తున్న దాడని వారు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం చిత్తశుద్ధిని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లును -2023 సంవత్సరంలో పార్లమెంట్ ఆమోదించిన నుండి అమలు చేయకుండా చేతులు దులుపుకుని ,జనాభా గణన, డీలిమిటేషన్ వంటి అంశాలకు ముడి పెట్టి మహిళలను మోసం చేస్తున్నది బిజెపి అని విమర్శించారు. మహిళా శక్తిని కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్న బీజేపీ, తక్షణమే ఈ కోటాను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, అధికారాలన్నీ కేంద్రం వద్దే ఉంచుకోవాలనే ఏకఛత్రాధిపత్య ధోరణిని సీపీఎం సహించబోదని హెచ్చరించారు.

డీలిమిటేషన్ వల్ల పార్లమెంటులో దక్షిణాది గళం బలహీనపడితే, భవిష్యత్తులో నిధుల కేటాయింపులో కూడా తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి సీపీఎం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.సిపిఎం సీనియర్ నాయకులు గద్దె నరసింహ, పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, వోల్టాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, చింతల శివ, మాటూరి కవిత, కొత్త లలిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండి సలీం, రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్

తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు మనుషులు - తప్పుడు రాతలు

**- సాక్షి అబద్ధాలపై మంత్రి అచ్చెన్నాయుడు ఘాటు స్పందన**

**- వైసిపి పాలన వ్యవసాయానికి చీకటి యుగం**

**- కూటమి ప్రభుత్వం రైతుకు నిజమైన భరోసా**

**అమరావతి,బ్యూరో చీఫ్ ఏప్రిల్ 26నంది పత్రిక** సాక్షి పత్రికలో వ్యవసాయం పై ప్రచురితమైన వక్రీకృత కథనాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా విరుచుకుపడ్డారు. రైతుల కష్టాలను కావాలనే వక్రీకరించి, ఒకటి రెండు ప్రాంతాల్లో ఉన్న సాధారణ పరిస్థితులను మొత్తం రాష్ట్రానికి వర్తింపజేసి సంక్షోభంలా చిత్రీకరించడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన కుట్రపూరిత ప్రచారమని ఆయన మండిపడ్డారు. “కూరగాయలు రోడ్లపై పారేస్తున్నారు, రైతులు తీవ్ర నష్టాల్లో ఉన్నారు” అంటూ ప్రచారం చేయడం పచ్చి అబద్ధమని, ఇది వైసిపి స్క్రిప్ట్‌ను అమలు చేస్తున్న సాక్షి ప్రయత్నమని ఆయన తేల్చిచెప్పారు. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం వ్యవసాయ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, రైతులకు సరైన మద్దతు ధరలు కల్పించకపోవడం, మార్కెట్‌లో సమయానికి జోక్యం చేసుకోకపోవడం, ఇన్‌పుట్ సబ్సిడీల్లో తీవ్ర ఆలస్యం చేయడం వల్లే అప్పట్లో నిజంగా రైతులు పంటలు రోడ్లపై పారేయాల్సిన దుస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. రైతు సంక్షేమం పేరుతో పెద్దఎత్తున ప్రచారం చేసిన జగన్, రైతు జీవితంలో ఒక్క శాశ్వత మార్పు కూడా తీసుకురాలేకపోయారని, ఇప్పుడు అదే వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సాక్షి ద్వారా అబద్ధాల ప్రచారం చేయిస్తున్నారని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుకు లాభదాయకమైన వ్యవసాయం అందించేందుకు మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, నిల్వ సదుపాయాలు, రవాణా, ధరల స్థిరీకరణ చర్యలు సమగ్రంగా అమలు చేస్తోందని, ఆ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. వాస్తవాలను ఎదుర్కొనే ధైర్యం లేని వారు మాత్రమే అబద్ధాల వెనుక దాక్కుంటారని, సాక్షి పత్రిక అబద్ధాల యంత్రంగా మారిందని తీవ్రంగా విమర్శిస్తూ, వెంటనే ఈ తప్పుడు ప్రచారం ఆపకపోతే రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలకు ప్రజలే తగిన సమాధానం ఇస్తారని మంత్రి అచ్చెన్నాయుడు ఘాటుగా హెచ్చరించారు. రాష్ట్రంలో కూరగాయలు, పండ్ల ధరలపై “సాక్షి” పత్రిక అదే పాత, అసత్య సమాచారాన్ని పునరావృతంగా ప్రచురిస్తూ రైతులను, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉల్లి, టమోటా, అరటి, బొప్పాయి పంటలు రబీ సీజన్ ముగింపు దశలో ఉండి కోతలు దాదాపు పూర్తయ్యాయని, ఉల్లిపాయలో 3740 హెక్టార్లలో సాగు జరగగా 97 శాతం కోత పూర్తై సుమారు 3500 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.5.80 ధర ఉండగా, టమోటాలో 12,676 హెక్టార్లలో సాగు జరిగి 8,500 హెక్టార్లలో కోత పూర్తై మిగతా ప్రాంతాల్లో కొనసాగుతూ మొత్తం 54,290 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండి ప్రస్తుతం కిలోకు రూ.15 నుంచి రూ.21 వరకు ధరలు నమోదవుతున్నాయని తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మార్కెట్ కమిటీలో 26-04-2026 నాటికి 276 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మంచి నాణ్యతకు రూ.32-36, మధ్యస్థానికి రూ.27-31, సాధారణ నాణ్యతకు రూ.20-26 ధరలు ఉండగా, పుంగనూరు మార్కెట్‌లో 10 కేజీలకు గరిష్ఠంగా రూ.360, కనిష్ఠంగా రూ.214, మోడల్ ధర రూ.287గా ఉండి మొత్తం 390.10 మెట్రిక్ టన్నుల సరుకు వచ్చినట్లు పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో అరటి పండ్లకు ఇప్పటివరకు 85,326 నుంచి 90,210 మెట్రిక్ టన్నుల ఎగుమతులు జరగగా, యుద్ధానికి ముందు టన్నుకు రూ.20,000 నుంచి రూ.23,000 ధరలు ఉండగా ప్రస్తుతం ఫార్మ్ గేట్ వద్ద ఇా గ్రేడ్ రూ.8-10/కిలో, దీ గ్రేడ్ రూ.6-8/కిలో, జ గ్రేడ్ రూ.4-5/కిలో ధరలు కొనసాగుతున్నాయని, ఇంకా 93 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 1,382 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అందుబాటులో ఉందని తెలిపారు. బొప్పాయి పంటలో ఇంకా 48 హెక్టార్లలో కోత మిగిలి ఉండి సుమారు 3,210 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉండగా ప్రస్తుతం 1వ రకం రూ.7-8, 2వ రకం రూ.6-7, 3వ రకం రూ.5-6 కిలో ధరలు కొనసాగుతున్నాయని చెప్పారు. కడప జిల్లాలో అరటి పంటలో ఇంకా 1,170 హెక్టార్లలో కోత మిగిలి ఉండగా బంచ్ కట్టింగ్‌కు టన్నుకు రూ.8,000 నుంచి రూ.11,000, హ్యాండ్స్ కట్టింగ్ & బాక్సింగ్‌కు టన్నుకు రూ.12,000 నుంచి రూ.14,000 వరకు ధరలు లభిస్తున్నాయని తెలిపారు. మొత్తం పరిస్థితిని పరిశీలిస్తే ఎక్కువ పంటలు ముగింపు దశలో ఉండటం వల్ల నాణ్యతలో మార్పులు, సరఫరాలో హెచ్చుతగ్గులు సహజమని, గతంలో తక్కువ నాణ్యత, సీజనల్ ఫ్లక్చుయేషన్స్ సమయంలో నమోదైన ధరలను ఇప్పటికీ ఉన్నట్లుగా చూపించడం పూర్తిగా తప్పుదారి పట్టించే చర్య అని మంత్రి అన్నారు. ముఖ్యంగా టమోటా ధరలు ప్రస్తుతం మంచి స్థాయిలో ఉండి సాగు వ్యయంతో పోలిస్తే రైతులకు లాభదాయకంగానే ఉన్నాయని స్పష్టం చేస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టించే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి అచ్చెన్నాయుడు గారు సూచించారు, రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని పునరుద్ఘాటించారు. కొంతమంది దళారులు కావాలనే తప్పుడు సంకేతాలు సృష్టిస్తూ పలు పత్రికల్లో తమకు అనుకూలమైన వార్తలు రాయించుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద తక్కువ ధరకు మొక్కజొన్న, జొన్న కొనుగోలు చేసిన దళారులే కొద్ది రోజుల్లో మీద్గా రేటుకే వాటిని అమ్ముకునే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. 22-04-2026 నాటికి ఉన్న అధికారిక గణాంకాల ప్రకారం కనీస మద్దతు ధరల (మీద్గా) కంటే మార్కెట్ ధరలు ఎక్కువగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వరి గ్రేడ్-ఎకు మార్కెట్ ధర రూ.2500, వరి కామన్‌కు రూ.2400గా నమోదయ్యాయి. జొన్న (హైబ్రిడ్)కు 1900-1950, జొన్న మాల్దాండి రూ.5500, రూ.5875 (ఇా మార్క్‌ఫెడ్), పత్తి రూ.8689-9072, మీడియంకు, రూ.6500-6700గా నమోదయ్యాయి. పసుపుకు రూ.11600-11750, మిర్చికి రూ.13500-22800 (కామన్), రూ.13500-22500 (స్పెషల్), రూ.7500-11800 (తెల్ల)గా ఉన్నాయి. ఉల్లిపాయకు రూ.1300, నిమ్మకాయలు ఎలూరు రూ.7500-11500-16000, తెనాలి రూ.8000-10000-12500, పొదలకూరు రూ.10000-14000-17000గా ఉన్నాయి. కొబ్బరికాయలో కాప్రా రూ.15500-16500, డ్రై కొబ్బరి రూ.28000-30000, గటగటా రూ.23000-25000, వాటర్ కొబ్బరి రూ.15000-17000గా నమోదయ్యాయి. ఈ గణాంకాలన్నింటిని పరిశీలిస్తే రైతులకు మీద్గా కంటే మెరుగైన ధరలు లభిస్తున్నాయని స్పష్టంగా తెలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



# నల్ల పోచమ్మ కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26 :-** గాజులరామారాం డివిజన్ పరిధిలోని బతుకమ్మ బండ దేవేందర్ నగర్ లోని నల్ల పోచమ్మ అమ్మవారి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై నల్ల పోచమ్మ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులుశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ని శాలువా తో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పూలమ్మ, సంగయ్య, మంజుల, వీరప్ప, శివప్ప, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాసవి కన్యక పరమేశ్వరి జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26 -** షాపూర్ నగర్ ఆర్యవైశ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో లోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఆ వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు, ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సోదరులందరికీ అభినందించారు. అనంతరం ఆర్యవైశ్య అసోసియేషన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు పవన్ గుప్తా, హర్ష, జగదీష్, వాస శ్రీనివాస్, ఆకుల ప్రభాకర్, ఇతర సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ కోచింగ్ క్యాంప్స్





## జూన్ 07 వరకు 33 జిల్లాలలో స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ క్యాంపులు

**స్పోర్ట్స్ బ్యూరో ఏప్రిల్ 26 :-**స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో జంట నగరాల్లోని అన్ని స్టేడియాల్లో, 33 జిల్లాలలో ఏప్రిల్ 24 తేదీ నుండి ప్రారంభమైన వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు జూన్ 6 వరకు నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులకు యువ క్రీడాకారుల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తెలిపింది. జంట నగరాల్లోని స్టేడియంలో ఇప్పటికే 2 వేలకు మంది క్రీడాకారులకు పైగా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకొని ఈ క్రీడల్లో పాల్గొంటున్నట్లు స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. నగరంలోని గచ్చిబౌలి స్టేడియం, ఎల్ బి స్టేడియం, జింఖానా గ్రౌండ్, సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, యూసుఫ్ గూడా కేవీబి ఆర్ ఇండోర్ స్టేడియం, ఉస్మానియా యూనివర్సిటీ సైక్లింగ్ వేలోడ్రం హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్లలో ఈ శిక్షణా శిబిరాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల నుండి వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించి ఎంతో మంది క్రీడా ఆణిముత్యాలను గుర్తించి ప్రోత్సహించింది స్పోర్ట్స్ అథారిటీ. సానియా మీర్జా, సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్ వంటి ఎందరో క్రీడాకారులు అజారుద్దీన్, పుల్లెల గోపీచంద్ లాంటి క్రీడాకారులకు ప్రాథమిక పాఠాలు నేర్పింది స్పోర్ట్స్ అథారిటీ. వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్లు ఆన్ లైన్ గేమ్ లు, కంప్యూటర్ల కే పరిమితం కాకుండా వారికి ఆటల ద్వారా ఆరోగ్యం అందించడమే కాకుండా మనోవికాసానికి ఈ వేసవి శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయని క్రీడా శాఖ అధికారులు తెలిపారు. అనేక ప్రైవేట్ కోచింగ్ తో పోలిస్తే స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాల్లో అనుభవం కలిగిన కోచులు మధ్యతరగతి సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే రుసుముతో మంచి ప్రమాణాలు కలిగిన క్రీడా శిక్షణ అందిస్తున్నామని స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులయ్యే విధంగా ఈ వేసవి శిబిరాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ఉచితంగా యోగ, జుంబా డాన్స్ లలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపింది. గత వేసవి శిబిరాల్లో ప్రవేశపెట్టిన యోగా జుంబా లకు విపరీతమైన ఆదరణ లభించిందని ఈ సంవత్సరం కూడా అదేవిధంగా కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. గతంలో కంటే ఈ సంవత్సరం ఎక్కువ క్రీడాంశాలలో శిక్షణ ఇస్తున్నామని అంతేకాకుండా కాకుండా గతంలో కేవలం జిల్లా కేంద్రాలకు పరిమితం అయినా ఈ వేసవి శిక్షణ శిబిరాలను ఈసారి పలు పట్టణ కేంద్రాల్లో కూడా నిర్వహించబోతున్నమని స్పోర్ట్స్ అథారిటీ తెలిపింది. ఈ వేసవి శిబిరాల్లో వివిధ క్రీడాంశాల్లో అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారికి గౌరవ వేతనం గత సంవత్సరం నుండి పెంచి అనుభవజ్ఞులైన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తోంది. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనబోతున్న క్రీడాకారులు విద్యార్థులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవాలని వారి సమాచారాన్ని భవిష్యత్తులో క్రీడా అవసరాలకు వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది.

**యువతను మైదానాల వైపు మళ్లించడానికే..** సీఎం రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇచ్చే విధంగా ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ముమ్మరంగా ఏర్పాటు చేసినట్లు యువ క్రీడాకారులు, విద్యార్థులు ఈ శిబిరాల్లో అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా స్పోర్ట్స్ అథారిటీ ఏర్పాట్లు చేసినట్లు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తెలిపారు. ఈ శిబిరాల్లో పాల్గొంటున్న క్రీడాకారుల సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నామని ఆయన తెలిపారు. అసిస్టెంట్ కోచులుగా సేవలందించే వారి వివరాలను కూడా ఆన్ లైన్లో కొందుపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము చేపడుతున్న క్రీడా ప్రోత్సాహక విధానాల వల్ల క్రీడల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెరుగుతోందని అందుకే ఈ శిబిరాలకు అనూహ్య స్పందన లభిస్తుందని ఆయన వివరించారు.



# శిల్పారామంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం



**మాదాపూర్ ఏప్రిల్ 26 -** మాదాపూర్ లోని శిల్పారామంలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం సందర్భంగా భారత దేశం లోని వివిధ రాష్ట్రాల శాస్త్రీయ, జానపద, నృత్య ప్రదర్శనలు కళాకారులూ ప్రదర్శించారు. రవి బృందం కూచిపూడి, వైదేహి సుభాష్ బృందం భరతనాట్యం, కుమారి సుచరిత ఘోష్ మణిపురి, సాయి, సంతోష్ బృందం పేరిణి, అర్చన మిశ్ర బృందం కథక్, గర్భ, సస్మితా మిశ్ర బృందం ఒడిసి, సంబల్పూరి, కుమారి సాత్విక బృందం ఆంధ్రనాట్యం, సుచిస్మితా స్వైన్ బృందం కాశ్మీరీ, అస్మిత కాలే బృందం లావని, సంజుక్త ఘోష్ బృందం రభింద్రా నృత్యం ప్రదర్శించారు. ఎనభై మంది కళాకారులూ గురువులు పాల్గొన్నారు. భిన్నత్వం లో ఏకత్వం పరిఢమిల్లాలి అని, శిల్పారామం లో ప్రతి సంవత్సరం అన్ని కళారూపాలను ప్రదర్శింపచేసి ఎందరో కళాకారులను ప్రోత్సహిస్తున్నాము అని అందరికి అంతర్జాతీయ నృత్య దినోత్సవ శుభాకాంక్షలు అని శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి కిషన్ రావు తెలిపారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు




**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 :-** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష శతమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాతా జయంతి ఉత్సవం ఆదివారం నాడు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి నంద కిషోర్ గోకుల్ జ్యోతి ప్రజ్వలన గావించి వాసవి మాత చిత్ర పటానికి పూలమాల చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైట్ హౌస్ కాల్పుల ఘటనపై ఎలాన్ మస్క్ స్పందన

అమెరికాలో రాజకీయ హింసపై ఆందోళనలు పెరుగుతున్న వేళ, వైట్ హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తీవ్రంగా స్పందించారు. “ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడిని చంపడానికి కూడా వారు తెగించారు“ అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. డొనాల్డ్ ట్రంప్, సీనియర్ అధికారులు హాజరైన ఈ కార్యక్రమంలో జరిగిన దాడి ప్రమాదకరమైన ధోరణికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. వాషింగ్టన్ డీసీలోని వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాట్‌గన్, హ్యాండ్‌గన్‌తో సహా పలు ఆయుధాలు కలిగిన 31 ఏళ్ల అనుమానితుడు సీక్రెట్ సర్వీస్ చెక్‌పాయింట్‌ను దాటుకుని లోపలికి వచ్చేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కాల్పులు జరపడంతో అక్కడ తీవ్ర గందరగోళం నెలకొంది.

# సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల కౌంట్ డౌన్ - ద్విముఖి వ్యూహం



**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 :-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా ప్రభుత్వం- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం సంక్షేమ వారోత్సవాల్లో" భాగంగా బీసీ స్టడీ సర్కిల్లో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన, ప్రభుత్వ ఉద్యోగాల సాధన లో యువతీ యువకులు పాటించాల్సిన వ్యూహరచన వంటి అంశాలపై సదస్సును బిసి స్టడీ సర్కిల్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మొదట బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ వీడియో సందేశాన్ని అభ్యర్థులకు ప్రదర్శించి మంత్రి సందేశాన్ని వివరించారు. మంత్రి తెలంగాణ రాష్ట్ర యువత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు అఖిల భారత సర్వీసు ఉద్యోగాలలో రాణించే విధంగా ప్రయత్నం చేయాలని, ఆత్మస్థైర్యంతో, దృఢ దీక్షతో, మేధోశక్తిని పెంచుకొని ఈ పరీక్షలలో విజేతగా నిలవాలని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం యువతలోని మేధాశక్తిని, పోటీపరీక్షల నైపుణ్యాలను పెంచే దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ, యువకుల ప్రభుత్వ ఉద్యోగ కలల్ని సాకారం చేస్తుందని, మే 24వ తారీఖున జరగనున్న యుపిఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష లో అభ్యర్థులందరూ విజయం సాధించాలని, ఉద్యోగం లో సక్సెస్ ద్వారా సంక్షేమం సాధించ వచ్చని తన వీడియో సందేశంలో ఆయన పేర్కొన్నారు.

**ప్రిలిమ్స్ సాధనకు ద్విముఖ వ్యూహం..** ప్రిలిమినరీ పరీక్షలు ఇవాల్టి నుండి ఇరవై తొమ్మిది రోజులు మాత్రమే ఉన్నాయని, ఈ ఇరవై తొమ్మిది రోజుల పాటు అభ్యర్థులందరూ ప్రధానంగా "ద్విముఖ వ్యూహం"తో వెళ్లాలని, రివిజన్ - ప్రాక్టీస్ అనే రెండు అంశాల పైనే ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని, ఇప్పటి వరకూ చదివిన పాఠాలను సబ్జెక్టులను వాటికి సంబంధించిన ప్రశ్నలను అన్నిటినీ నెమరువేసుకోవడం, గుర్తుపెట్టుకోవడం, రివిజన్ చేసుకోవాలని, పరీక్ష హాల్ లో సరైన విధంగా సమాధానాన్ని గుర్తించే దిశలో సాధ్యమైనన్ని ఎక్కువ మోడల్ టెస్టులలో పాల్గొనాలని, పరీక్ష పత్రాలను ప్రాక్టీస్ చేయాలని, తద్వారా ఈ 29 రోజుల పాటు ఈ ద్విముఖ వ్యూహం తో ముందుకెళ్లాలని డాక్టర్ మామిడి హరికృష్ణ సూచించారు.

**బిసి స్టడీ సర్కిల్ ప్రతిరోజు..** విద్యార్థులందరూ రివిజన్ చేసుకునేందుకు వీలుగా అధ్యయన కాలాలను రూపొందించి ప్రత్యేక టైం టేబుల్ ని అమలు పరుస్తోందని, ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు బిసి స్టడీ సర్కిల్ ని అభ్యర్థుల సౌకర్యార్థం తెరిచి ఉంచుతుందని, పరీక్ష పత్రాల ప్రాక్టీస్ కోసం సి సాట్, జనరల్ స్టడీస్ పరీక్ష పత్రాలను ప్రతిరోజు మోడల్ టెస్టులు గా మే 15 వరకు నిర్వహిస్తోందని, వీటన్నిటి ద్వారా అభ్యర్థులు తమ విజయావకాశాలను మెరుగుపరుచుకోవాలని తెలిపారు.




# నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ వారి మరో ప్రాజెక్ట్ కు భూమి పూజ



**ఏప్రిల్ 26 :-** శంకర్ పల్లి మండలంలోని మొకిల లో రోజురోజుకు బహుళ జాతి సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి రావడం అభినందనీయం అని సినీ నటుడు మురళి మోహన్ అన్నారు. ఆదివారం మొకిల లో నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ వారి మరో కొత్త ప్రాజెక్ట్ ఎన్ సి డి పర్పుల్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మోకిలలోనే అతి పెద్ద ప్రాజెక్ట్ 27 అంతస్తుల తో నిర్మించబోయే ఎన్ సీ డి పర్పుల్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది అని అన్నారు, ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ నగరానికి చేరువలో ఉన్న మోకిలా దినదిన అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు, నిఖిల కన్స్ట్రక్షన్ డెవలపర్స్ ఎండి శ్రీనివాసరావు వెలువోలు మొకిల ఇంత పెద్ద భారీ ప్రాజెక్ట్ నిర్మించడం అభినందనీయమని అన్నారు, ఈ సందర్భంగా ఎన్ సి డి అధినేత శ్రీనివాసరావు వెలువోలు మాట్లాడుతూ ఇప్పటివరకు మోకిలలో భారీ ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందని ఈ ప్రాజెక్టు అన్నిటికంటే పెద్ద ప్రాజెక్టు అని 27 అంతస్తులతో ఎన్సీడీ పర్పుల్ నిర్మించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సురేష్ వెలువోలు, మొకిల మాజీ సర్పంచ్ సుమిత్ర మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవల నాయక్, ఎన్సిడి సిబ్బంది పాల్గొన్నారు

# హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక ఆల

**హైదరాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 26 :-** హైద్రాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా ప్రియాంక ఆల ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రియాంక ఆలను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నియమించింది.



# ఘట్కేసర్ లో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో హాస్టల్ బాట కార్యక్రమం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 :-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలోని సంక్షేమ వారోత్సవాలలో భాగంగా ఘట్కేసర్ లోని ఎస్సి బస్తీలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "హాస్టల్ బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి.వినోద్ కుమార్, సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.గోపి చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు బస్తీ ప్రజలతో సమావేశమై విద్యార్థుల హాస్టల్ ప్రవేశాలు, సంక్షేమ పథకాలు, హాస్టళ్లలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యార్థుల కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లలో చేరి మెరుగైన విద్యను అభ్యసించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు మహేష్, క్రాంతి, డెన్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు నీటి ట్యాంకర్ ఢీ.. ముగ్గురికి గాయాలు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 26 –** శనివారం రాత్రి సుమారు 9:45 గంటల సమయంలో జన్వాడ శివారులోని బంగారుమైసమ్మ యూ-టర్న్ వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శంకర్‌పల్లి నుంచి నర్సింగి వైపు వెళు తున్న ఖా 07 ఖచీ 5533 నంబరు గల ఆర్టీసీ బస్సు, ముందుగా వెళ్తున్న ఖా 12 ఖజ 7800 నంబరు గల నీటి ట్యాంకర్‌ను ఎడమ వైపున ఢీకొట్టినట్లు సీఐ వీరబాబు తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ రవీందర్, కండక్టర్ లక్ష్మణ్ కుమార్‌తో పాటు ప్రయాణికుడు ఇస్మాయిల్ గాయపడినట్లు తెలిపారు. గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం నగరంలోని రెనోవో ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.



# గంగుల కమలాకర్ కుమారుడి వివాహంలో మెగాస్టార్ చిరంజీవి సందడి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమారుడి వివాహం శనివారం రాత్రి హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవానికి మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేక అతిథిగా హాజరై ప్రధాన ఆకర్షణగా నిలిచారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి : ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఎసూరత్నం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26 :-** జగద్గిరిగుట్ట భవన్ నిర్మాణ కార్మికులు మేడే గోడ పత్రికను ఉజ్జిని హరినాథ్ రావు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర నాయకులు ఎసూరత్నం ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గాల ఐక్యతకు ప్రతీక అయిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)ను ఈ ఏడాది మే 1న అత్యంత ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడమైనది. ఈ సందర్భంగా కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని, వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము అని, శ్రమశక్తి విలువను చాటిచెప్పే ఈ రోజున, మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయడం మనందరి బాధ్యత. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లు, కనీస వేతనాలు, పని గంటలు, సంక్షేమ పథకాల పై కార్మిక లోకం ఒక్కటై కదలాలని పిలుపునిచారు. 8 గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటు కార్మికులందరికీ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి. ఈ నినాదంతో మేడే ఉత్సవాలను ఊరూరా, వాడవాడలా జయప్రదం చేద్దాం. కార్మిక హక్కుల సాధనలో మనమంతా భాగస్వామ్యం అవుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు, భావన నిర్మాణ కార్మికులు ముసలయ్య, రాజు, యాదయ్య, మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం, అల్లం, ఐడి లిక్కర్ను పట్టివేత

**సిటీ క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 26 :-** బేగం బజార్ నుంచి కలువుకుర్తి ప్రాంతానికి ఆటోలో రవాణా అవుతున్న 360 కేజీల బెల్లం 90 కేజీల ఆలం 10 లీటర్ల ఐడి లిక్కర్ను ఎస్టిఎఫ్ ఏ టీం అంజిరెడ్డి సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఆటో సీడ్ చేసి మేఘావత్ గణేశుని అరెస్ట్ చేసి అరెస్ట్ చేశారు. బెల్లం, ఆటోను, నిందితున్ని కల్వకుర్తి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ టీం లీడర్ అంజిరెడ్డి తెలిపారు.



# కుత్బుల్లాపూర్ లో రోడ్డుపై అక్రమ బోరింగ్





## అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ప్రశ్నలు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26 :-** చింతల్ డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్, దావూద్ బస్తీలో పబ్లిక్ రోడ్డుపై అక్రమంగా బోరింగ్ పనులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ పనుల వల్ల ప్రభుత్వ ఆస్తికి నష్టం జరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఈ అక్రమ బోరింగ్ పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. డిప్యూటీ ఇంజనీర్‌ను సంప్రదించగా "ఇది మా పరిధిలోకి రాదు" అంటూ బాధ్యత నుంచి తప్పించుకున్నట్లు చెబుతున్నారు. అలాగే వర్క్ ఇన్స్పెక్టర్ "నేను సెలవులో ఉన్నాను" అని చెప్పి స్పందించకుండా ఉండటం పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మార్చింది. ఈ ఘటనపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బహిరంగంగా ఎలాంటి భయం లేకుండా రోడ్డుపై అక్రమంగా బోరింగ్ పనులు కొనసాగుతుండటం వెనుక అధికారుల నిర్లక్ష్యమా, లేక అంతర్గత లోపాలా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు వెంటనే ఈ అక్రమ పనులను నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ ఆస్తికి జరిగిన నష్టంపై పూర్తి బాధ్యత నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నారు. ఈ ఘటన ప్రజా ఆస్తుల పరిరక్షణలో అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

# ఐడి లిక్కర్ పట్టివేత

**సిటీ క్రైమ్ బ్యూరో ఏప్రిల్ 26** ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ సుభాష్ చంద్ర సిబ్బంది కలిసి లోయపల్లి ప్రాంతాల్లో 15.25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, రెండు వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఐదు కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్ తెలిపారు.



# నంద్యాల,నూనెపల్లి లో ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు.





**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 26 ( నంది పత్రిక )** నంద్యాల ,నూనెపల్లి లో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కన్నెకలతో 108 కళాశాలతో సిద్ధ జలాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు.మహిళలు పెద్ద ఎత్తున్కుమ్కుమ పూజలు నిర్వహించారు.సాయంత్రం దేవాలయం నుంచి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి చిన్న చెరువులో తెప్పోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది.భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు అమ్మడి జీవిత చరిత్రను భక్తులకు తెలియజేశారు.

**శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి**

**ఉపోద్ఘాతం – చరిత్ర** స్త్రీలోని ఆత్మీయతకు , అనురాగానికి , సౌమ్యానికి , త్యాగగుణానికి , పవిత్రతకు నిలువెత్తు నిదర్శనం 'వాసవీ కన్యకా పరమేశ్వరి'. సంపూర్ణ శ్రీపాద శ్రీ వల్లభ చరితామృత గ్రంధ ఆధారంగా వాసవి కన్యకాంబ శ్రీపాద శ్రీ వల్లభుల సహోదరి. 10వ , 11వ శతాబ్దానికి చెందిన కుసుమశ్రేష్ఠి – కుసుమాంబ (కౌసుంబి) దంపతుల గారాల బిడ్డ , పుణ్యాల పంట వాసవాంబ. కుసుమ శ్రేష్ఠి వేంగి దేశంలోని 'వసాల్' ప్రాంతాన్ని పాలించేవాడు.కుసుమ శ్రేష్ఠిని ఆ రోజులలో అంతా పెద్ద శ్రేష్ఠి (ఈ శ్రేష్ఠి పదం కాల క్రమేణా శెట్టి గా రూపాంతరం చెందింది) అని పిలిచే వారు. ప్రజలంతా ఎంతగానో గౌరవించేవారు. 'వసాల్' దేశంలో పుట్టింది కనుక ఆమె 'వాసవి'అయింది. కన్యారాశిలో పుట్టింది కనుక 'కన్యక' అయింది. వాసవి అమ్మను పూజించే వారిని శ్రేష్ఠులు అంటారు. ఈ పదమే వ్యవహారంలో శెట్టి అయింది.ఈ శ్రేష్ఠులు గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉండి గోవును పూజించేవారు. గోదావరిని స్థానికులు గోమతి అని పిలుస్తారు అదేవిధంగా గోమాతను కుడా 'గోమతి అని స్థానికంగా వ్యవహరిస్తారు.' . ఈ పేరే గోమ్టి'గా మారింది. గోవును పూజించే గోమతి తీర వాసులు కనుక వీరిని 'గోమట్లు' అని పిలిచేవారు. ఈ పేరే వ్యవహారంలో 'కోమట్లు'గా మారింది.

**శ్రీవాసవీకన్యకా పరమేశ్వరి చరితామృతం**శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి గోమతీ లేదా ఆర్యవైశ్య కులస్తులకు కులదేవత. ఈ కులస్తులు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జననం నకు ముందు గోమాతను పూజించుట వల్ల వీరికి గోమతి అను పేరు వచ్చింది.శ్రీ పాద శ్రీ వల్లభుడు గో ప్రియుడు. బహుశా ఈ కారణం వల్లే ఆర్యవైశ్య కులస్తులంటే వారికి అబిమానం మెండు. ప్రస్తుతం ఈ కులస్తులు అధికంగా ఆంధ్రప్రదేశ్‌లోను , ఇంకా తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాలలోను నివశిస్తున్నారు. అయితే మద్రాసు ప్రెసిడెన్సీకి చెందిన వైస్రాయి 1921 మరియు 1931 మధ్య కాలంలో ఒక కమీషన్ వేసారు . దాని ప్రకారం ప్రతి కులానికి తమ పేర్లలో కోరిన మార్పులు రిజిస్టర్ చేసుకునే వెసులుబాటు కల్పించబడింది.దానిని అనుసరించి అందరూ గోమతీ కులస్తులు గల వైశ్య అసోసియేషన్(1905 లో స్థాపించబడినది) వారు తమ పేరును 'గోమతీ' నుండి "ఆర్యవైశ్య"గా మార్చుకున్నారు.ఆర్య అంటే గొప్ప వంశస్థుడు , గౌరవింపతగినవాడు అని అర్థం..శ. పు.10 , 11వ శతాబ్ధాల తరువాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్యుల కులదేవత గా ఏర్పడ్డారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవికి పలు ఆలయాలున్నాయి. వీటిలో ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ (జ్యేష్టశైలం – బృహత్శిలానగరం) అనే పట్టణంలో ఉన్నది. ఇది వైశ్యులకు పవిత్ర క్షేత్రం. పెనుగొండ క్షేత్రాన్ని "వైశ్యుల కాశీ" గా భావిస్తారు.

**శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జననం** వేంగి దేశాన్ని ఏలే కుసుమశ్రేష్ఠి వైశ్యులకు రాజు. ఈ ప్రాంతం విష్ణువర్ధనుడు (విమలాదిత్య మహారాజు) అనే చక్రవర్తి ఆధీనంలో ఉండేది. శ. పు. 10 , 11వ శతాబ్ధాలలో కుసుమశ్రేష్ఠి సుమారు 18 పరగణాలను జ్యేష్టశైలం – బృహత్శిలానగరం (పెనుగొండ) ను రాజధానిగా చేసుకుని పాలిస్తూ ఉండేవాడు. కుసుమశ్రేష్ఠి , ఆయన భార్య కుసుమాంబ ఆదర్శ దంపతులుగా మెలిగి ప్రశాంతమైన జీవనం గడిపేవారు. నగరేశ్వరస్వామి (శివుడు) ఆరాధన వారి దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉండేది. వివాహం అయిన చాల సంవత్సరాలకి కూడా ఆ దంపతులకి సంతానం కలుగలేదు.రాజ్యానికి వారసులు లేరని వారు చింతిచేవారు. ఎన్ని ప్రార్ధనలు చేసినా , నోములు నోచినా వారి కోరిక తీరలేదు. అపుడు వారు తమ కుల గురువు అయిన భాస్కరాచార్యులను సంప్రదించగా , వారికి దశరధుడు చేసిన పుత్ర కామేష్టి యాగాన్ని చేయమని చెప్పారు. అంతట ఒక పవిత్ర కాలంలో వారు ఆ యాగాన్ని తలపెట్టారు. దేవతలు అనుగ్రహించి యజ్ఞ ఫలాన్ని ప్రసాదించి , దాన్ని ఆరగిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుంది అని చెప్పారు. భక్తి , శ్రధలతో దాన్ని ఆరగించిన కొన్ని దినాలకే కుసుమాంబ గర్భవతి అయినది. ఆమె గర్భవతిగా ఉండగా అనేక అసాధారణ కోరికలు వ్యక్తపరిచేది. ఇది ఆమె భవిష్యత్తులో జనుల బాగోగుల కోసం పాటుపడే ఉత్తమ సంతానానికి జన్మనిస్తుంది అనుటకు సంకేతం వసంత కాలంలో సర్వత్రా ఆనందాలు నెలకొన్న వేళవైశాఖ శుద్ధ దశమి , శుక్రవారం ఉత్తర నక్షత్రం , కన్య రాశిలో కుసుమాంబ కవల పిల్లలకి జన్మ ఇచ్చింది. వారిలో ఒకరు ఆడ పిల్ల , మరొకరు మగ పిల్లవాడు. అబ్బాయికి విరుపాక్షుడు అని అమ్మాయికి వాసవాంబిక అని నామకరణం చేసారు.బాల్యం నుండి విరూపాక్షుడు భావి రాజుకు కావల్సిన అన్ని లక్షణాలను చూపేవాడు. వాసవి అన్ని కళలలోను ఆరితేరి , సంగీతం మరియు తర్క శాస్త్రాలలో మక్కువ చూపేది.భాస్కరాచార్యుల శిక్షణలో విరూపాక్షుడు వేదాలని అభ్యసించాడు. గుర్రపు స్వారి , విలువిద్య , కత్తిసాము మొదలైన యుద్ధవిద్యలను నేర్చుకున్నాడు. వాసవి అన్నికళలను , తర్క శాస్త్రాలను అభ్యసించి తెలివైన అమ్మాయిగా పేరు తెచ్చుకుంది.

**సహోదర వివాహ క్షణాలు**విరూపాక్షుడు యుక్త వయసుకి రాగానే ఆలేరుకి చెందిన అరిధిశ్రేష్ఠి కుమార్తె అయిన రత్నావతిని వివాహం ఆడాడు. వివాహానికి విచ్చేసిన అతిధులందరూ త్వరలో వాసవి వివాహం కూడా ఇంత వైభవంగా జరుగుతుంది అని భావించారు.అంతలో విష్ణువర్ధనుడు తన రాజ్య విస్తరణలో భాగంగా పెనుగొండకి విచ్చేయగా కుశుమశ్రేష్ఠి ఆ రాజుకి ఆహ్వానం పలుకుతూ గొప్ప ఊరేగింపు ఏర్పాటు చేసి ఘనమైన వేదిక పై సన్మానాన్ని జరిపాడు.

అదే రోజు ఆదిపరాశక్తి పూజకు మంగళ వాద్యాలతో వెళుచున్న వాసవిని విష్ణువర్ధనుడు చూసి మోహించి వివాహమాడదలచాడు. కుసుమశ్రేష్ఠికి వర్తమానం పంపాడు. అప్పుడు కుసుమశ్రేష్ఠి వాసవి దివ్య బాలికయని కావున వివాహం సమ్మతం కాదని తెలుపగా ఒక నెల రోజుల వ్యవది నిచ్చి వివాహానికి సమ్మతించనిచో సైన్యంతో యుద్ధం చేసి వాసవిని తీసుకొని పోతానన్నాడు. విష్ణువర్ధని కోరిక కుశమశ్రేష్ఠికి శరాఘాతం అయింది. ఆయన తన అంగీకారాన్ని తెలుపలేదు , అలా అని కాదనలేదు. దానికి కారణం ఆ రాజు అప్పటికే వివాహితుడు , వయసులో తన కూతురి కంటే చాల పెద్దవాడు , వారి కులాలలో అంతరం ఉంది. విష్ణువర్ధనుడు క్షత్రియుడు. ఇవి తల్చుకుని ఆయన చాల ఒత్తిడికి లోనయ్యాడు. తన కుటుంబ సభ్యులతోను , స్నేహితులతోను చర్చించగా , అందరూ ఈ విషయంలో నిర్ణయాన్ని వాసవికే వదిలేయమని సలహా ఇచ్చారు. వాసవి తను జీవితాంతం కన్యగా ఉంటానని , ప్రాపంచిక విషయాలతో తనకి సంబంధం వద్దని తన నిర్ణయాన్ని ఖచ్చితంగా చెప్పేసింది.

**అనంతర పరిణామాలు** కుశుమశ్రేష్ఠి ఈ విషయాన్ని విష్ణువర్ధనుడికి వర్తమానాన్ని పంపాడు. దీనికి విపరీతంగా ఆగ్రహించిన విష్ణువర్ధనుడు తన సైన్యాన్ని పంపి బలవంతంగా అయినా వాసవి ని తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు. ధైర్య సాహసాలు గల వైశ్యులు సామ , దాన , భేద , దండోపాయాలతో ఆ సేనను తిప్పికొట్టారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో కుశుమశ్రేష్ఠి భాస్కరాచర్యుల సమక్షంలో 18 నగరాలకి చెందిన 714 గోత్రాలకు చెందిన నాయకులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసాడు.సమావేశంలో భిన్నాభిప్రాయాలు వచాయి. 102 గోత్రాలకు చెందిన ముఖ్యులు పిరికివారు ప్రతి రోజు మరణిస్తారు , పోరాడి మరణిస్తే ఒకేసారి మరణం సంభవిస్తుంది , కాబట్టి పోరాటమే సరైనది అని అభిప్రాయ పడగా , మిగిలిన 612 గోత్రాల వారు మాత్రం విష్ణువర్ధనుడితో పెళ్ళి చేస్తేనే అందరికి మంచిది అని అభిప్రాయ పడ్డారు.భాస్కరాచార్యులు మన ప్రాణాలు పోయినా సరే మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ మాటలు కుశుమశ్రేష్ఠికి మార్గదర్శక ప్రోత్సాహకాలుగా పని చేసాయి.తన పక్షంలో కేవలం కొంత మంది మాత్రమే ఉన్నప్పటికి , తన కూతురిని విష్ణువర్ధనుడికి ఇచ్చి ఎట్టి పరిస్థితులలోను పెళ్ళి చేయరాదని నిశ్చయానికి వచ్చాడు. ఈ సంఘటనతో వైశ్యుల మధ్య ఐకమత్యం దెబ్బతింది. విష్ణువర్ధనుడు దెబ్బతిన్న పాములా పగపట్టి , తన శత్రువులను తుదముట్టించడానికి , తన సమస్త సేనలను కూడదీసుకుని సంసిద్ధం అయ్యాడు. ఈ పరిణామాన్ని ఎదుర్కోవడానికి పెనుగొండలో ఉన్న 102 గోత్రాలకు సంబంధించిన వైశ్యులు కుశుమశ్రేష్ఠికి అండగా నిలిచారు. నాటి సమావేశం లో మొదటిసారిగా వాసవాంబిక తన ప్రతిస్పందనను సభాపూర్వకంగా తెలియజేసెను.

**వాసవి దేవి ప్రతిస్పందన** వాసవి సభలోకి ప్రవేశించి , అందరిని ఉద్దేశించి ఈ విధంగా అంది – "నేను వివా హానికి నిరాకరించినట్లయితే విష్ణువర్ధనుడు సైన్యంతో వచ్చి యుద్ధం చేస్తాడు. యుద్ధం వల్ల ఎంతోమంది సైన్యం నశిస్తారు. అపార జననష్టం , ధననష్టం జరుగుతుంది. ఎంతోమంది పుణ్యస్త్రీలు వైధవ్యంతో బాధ పడతారు. తన వల్ల ఇంత రక్తపాతం జరుగకూడదు. ఒక అమ్మాయి కోసం మనం అంతా రక్తం ఎందుకు చిందించాలి ? మన స్వార్ధం కోసం సైనికుల జీవితాలని ఎందుకు అర్పించాలి ? యుద్ధం అనే ఆలోచనను విరమిద్దాం.దానికి బదులు ఒక కొత్త పద్ధతిలో పోరాడదాం. అహింసా విధానంలో మనల్ని మనం అర్పించుకుందాం . దృడ సంకల్పం , పట్టుదల ఉన్న వారు మాత్రమే ఈ పోరాటంలో పాల్గొనగలరు". వాసవి చెప్పిన విధానానికి తల్లిదండ్రులు అంగీకరించి ఆమెను అనుసరించి నడవడానికి నిర్ణయించుకున్నారు.

**అమర దీపం అసాధారణ త్యాగం ఆత్మార్పణ**

వాసవి సూచనలను అనుసరించి , ఒకానొక మాఘ శుద్ధ పాడ్యమి రోజు గోదావరి నది ఒడ్డున బ్రహ్మకుండం అనే పవిత్ర స్థలంలో రాజబటులు 103 అగ్ని గుండాలను ఏర్పాటు చేసారు. నగరం అంతా ఆ రోజు పండుగ వాతావరణంలో ఉంది. అప్పుడు వాసవి ఆ 102 గోత్రాలకు సంబంధించిన జంటలను ఉద్దేశించి మీరంతా నాతో పాటు మంటలలో దూకడానికి సిద్ధంగా ఉన్నారా అని అడిగితే వారంతా మనస్పూర్తిగా తమ సంసిద్ధతను వ్యక్తం చేసారు. వారు వాసవీ కన్యకాంబ ని దేవుని అంశగా అనుమానించి , తమకి నిజ రూపాన్ని చూపమని కోరారు.దానికి ఆమె నవ్వి తన నిజ స్వరూపాన్ని దేదీప్యమానమైన వెలుగుతో చూపించి నేను ఆది పరాశక్తి ఆర్యమహాదేవి యొక్క అవతరాన్ని అని చెప్పింది. ధర్మాన్ని నిల్పేందుకు ,స్త్రీల గౌరవాన్ని కాపాడేందుకు , విష్ణువర్ధనుడిని అంతం చేసేందుకు ,వైశ్యుల ఔదార్యాన్ని ప్రపంచానికి చాటేందుకు కలియుగంలో జన్మించానని చెప్పింది.సతీదేవి తనకి జరిగిన అవమానానికి ప్రతిగా చితిమంటల్లో దూకినట్టుగానే నేను కూడా అగ్నిలోకి దూకి పుణ్య లోకాలని చేరుకుంటాను అని చెప్పింది. కుశుమశ్రేష్ఠి గత జన్మలో సమాధి అనబడే గొప్ప ముని.ఆయన తన 102 గోత్రాలకు చెందిన బంధువులతో సహా మోక్షాన్ని కోరాడు.అందుకే మీ అందరిని కూడా ఆత్మ బలి దానానికి పురి కొల్పాను అని అంది.ఆమె అక్కడ చేరిన వారందరికీ దేశభక్తి ,నిజాయితి ,సమాజ సేవ సహనం మొదలగు వాటి గురించి వివరించింది.ఆమె నోటి నుండి పై పవిత్ర వాక్కులు వెలువడగానే దేవి మానవ రూపంలో ,తిరిగి వాసవాంబిక రూపంలో ప్రత్యక్షం అయింది. వెంటనే వాసవాంబిక తనకు ఏర్పాటు చేయబడిన అగ్నిగుండంలో దూకి ఆత్మార్పణ కావించుకొనెను. అప్పుడు 102 గోత్రాలకు చెందిన వారు కుడా తమ ఇష్ట దైవాలను తల్చుకుని అగ్నిగుండంలో దూకారు

**విష్ణువర్ధనుడి మరణం**విష్ణువర్ధనుడికి దుశ్శకునాలు ఎదురైనప్పటికి తన సేనతో పెనుగొండ పొలిమేరాల్లో ప్రవేశించాడు.అప్పుడు వేగులు అప్పటి వరకు జరిగిందంతా విష్ణువర్ధనుడికి చెప్పారు. ఆ వార్త విన్న విష్ణువర్ధనుడు రక్తం కక్కు కుని ,తలపగిలి అక్కడికక్కడే మరణించాడు.వాసవి చేసిన ఆత్మత్యాగం ,విష్ణువర్ధనుడి మరణం గురించి పట్టణం అంతా మార్మోగిపోయింది.విష్ణువర్ధనుడి చర్యలను ఖండించి ,ఒక నూతన శకానికి నాంది పలికిన వాసవి మరియు ఆమె అనుచరులను కొనియాడారు.

**అహింసే ముగింపు**ఈ సంఘటన తెలుసుకున్న విష్ణువర్ధనుని కుమారుడు రాజరాజ నరేంద్రుడు హుటాహుటిన పెనుగొండ పట్టణ పొలిమేరలకు చేరుకుని విలపించాడు. ఆ తర్వాత విరూపాక్షుడు వచ్చి అతన్నిఈ విధంగా ఓదార్చాడు "సోదరా ,గతం నేర్పిన అనుభవాలు పాటంగా భవిష్యత్తును నిర్మించుకుందాం.మహా రక్తపాతం జరగకుండా వాసవాంబిక మన అందరిని రక్షించింది. ఆమె అహింసా సిద్ధాంతం ఉత్తమ ఫలితాలని ఇచ్చిందిఆ తర్వాత విరూపాక్షుడు భాస్కరాచార్యులు చెప్పిన విధంగా కాశీ , గయ వంటి అనేక పుణ్య క్షేత్రాలను దర్శించాడు పెనుగొండ పుణ్య క్షేత్రంగా చేయడానికి అక్కడ 101 గోత్రాలకి గుర్తుగా 101 శివలింగాలని ప్రతిష్ఠించాడు. రాజరాజ నరేంద్రుడు వాసవాంబిక గౌరవార్ధం ఒక విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. అప్పటి నుండి వైశ్యులందరూ వాసవీ కన్యకా పరమేశ్వరిని వైశ్యకుల దేవతగా తలచి పూజలు చేయడం మొదలెట్టారు.వాసవీ కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్ర అహింసను నమ్మినందుకు ,మత విశ్వాసాన్ని నిలిపినందుకు ,స్త్రీల ఆత్మగౌరవాన్ని నిలిపినందుకు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయింది. వైశ్యుల కీర్తిని విశ్వవ్యాప్తంగా వ్యాపింపచేసినందుకు గాను ఆమె ఎప్పటికి అజరామరం అయింది. ప్రాపంచిక సుఖాలను విస్మరించిన ఆమె వైశ్యుల మనసులలో ఒక విజేతగా , శాంతికి చిహ్నంగా ఎప్పటికి నిలిచిపోతుంది.

**శ్రీపాద శ్రీ వల్లభుడు వాసవాంబిక**సంపూర్ణ శ్రీపాద శ్రీ వల్లభ చరితామృతం ప్రకారం ఆర్య మహాదేవి యొక్క తేజో కిరణమే శ్రీ వాసవీ కన్యక. అనసూయ మాత "అగ్నియోగం"వల్ల జన్మించిన కవలపిల్లలే శ్రీపాద శ్రీ వల్లభులు మరియు శ్రీ వాసవీ కన్యక.శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి శ్రీపాద శ్రీ వల్లభుల సహోదరి.ఆమె ముఖ వర్చస్సు సాక్షాత్తు శ్రీపాద శ్రీ వల్లభుల వారిని పోలిఉండును.శ్రావణ శుద్ధ పౌర్ణమి (రాఖీ పౌర్ణమి) రోజు శ్రీపాద శ్రీ వల్లభులు ఎక్కడున్నా బృహత్శిలానగరం దీనికే జ్యేష్టశైలం అనికుడా పేరు (పెనుగొండ) నకు వచ్చెదరు . ఆ రోజు వాసవీ కన్యకాంబ శ్రీపాద శ్రీ వల్లభుల వారికి రక్షా బంధనం కట్టుపుణ్య దినము.ఆరోజు ఎవరైతే పిఠాపురం నందు శ్రీ పాదుల వారి సన్నిధానం లో ఉంటారో వారికి చిత్రగుప్తుడు మహాపుణ్యమును లిఖించును.శ్రీ వాసవీ కన్యకాంబ నామస్మరణ ఎక్కడ చేయబడుచుండునో అక్కడ గుప్త రూపం లో శ్రీపాద శ్రీ వల్లభులు నివసించును.శ్రీపాద భక్త భందువులందరూ( వైస్యులైన లేదా కాకున్నా )తప్పనిసరిగా పిఠాపురం నకు 90 కి .మీ. దూరంలో ఉన్నపశ్చిమ గోదావరి జిల్లలో గల పెనుగొండ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ని దర్శించుకుంటే మంచిది.

**కొన్నిముఖ్య విషయాలు**శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి కేవలం ఆర్యవైశ్య కులస్తులకు మాత్రమే కులదేవత అని అనుకుంటే పొరపాటు పడ్డట్టే.వాసవాంబిక శ్రీపాద శ్రీ వల్లభుల సహోదరి.శ్రీపాద వల్లభ మరియు దత్త భక్తులందరూ కులగోత్రాలకతీతంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరిని దర్శించి తీరవలసిందే.వాసవాంబిక ఆత్మార్పణ జరిగిన తరువాత పెనుగొండను అనేక మంది క్షత్రియ రాజులు పరిపాలించారు.వారందరూ వారి రాజకోటను పెనుగొండ ఊరి అవతలే కట్టుకున్నారు. ఏ ఒక్కరాజు పెనుగొండ లోపల ఉండి పాలించడానికి సాహసించలేదు.వైశ్యులు గోవుకు 8216 మఠాలకు 8217 ను స్థాపించి పూజించడం వల్ల వీరిని గోమఠాల వారని అది క్రమేణా కోమట్లు గా మారిందని చరిత్ర చెబుతోంది.స్వారోచిషమనువు కాలంలో (10వ -11వ శతాబ్దంలో) 18 సామంత రాజ్యాలకు ప్రధాన పట్టణం పెనుగొండ (జ్యేష్టశైలం/బృహత్శిలానగరం)– ఆ 18 నగరాలు: బృహత్ శిలానగరం , నిరవద్యపురం , వీరనారాయణపురం , విశాలపురం , చిన్నజగన్నాధము , పెద్దజగన్నాధము , చిన్నత్రిగుణపురం , పెద్దత్రిగుణపురం , పిఠాపురం , కళింగపురం , ధర్మ పురం , ధనదపురం , నరస పురం , పాంచాల పురం , భీమపురం , ఆసంటము , ఘంటశాలము , పాలకొలను.శ్రీపాద శ్రీ వల్లభులు తమ 16వ యేట శరీరమును గుప్తపరుచుచున్నట్లు తన సహోదరి అయిన వాసవికి తెలియజేయగా ఆమె మరికొంత కాలం ఈ రూపమునే ఉండి భక్తులను ఉద్దరించమని వేడుకుంటుంది.

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి వేడుకల్లో పాల్గొన్న బైరి ప్రశాంత్ గౌడ్



**కొంపల్లి ఏప్రిల్ 26 :-** కొంపల్లి డివిజన్ పరిధిలో ని ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి జయంతి నిర్వహించారు. అనంతరం వాసవి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నా కొంపల్లి పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ కోప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, సీనియర్ నాయకులు దానం పూర్ణచందర్ రావు, శ్రీను గౌడ్, ఆర్యవైశ్య అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## శ్రీ అంకమ్మ ఎల్లమ్మ దేవాలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట



**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26** చిన్న గొట్టిగల్లు మండలం చిన్నగొట్టిగల్లు స్థానిక పంచాయతీ లంకిపల్లి వారి పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ అంకమ్మ ఎల్లమ్మ నూతన దేవాలయంలో శ్రీ అంకమ్మ ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా ఆదివారం ఉదయాన్నే దీక్ష హోమం ఆవాహిత దేవత మూల మంత్ర పూర్ణహుతి గోధర్పణ కన్య దర్శనం ప్రాణ ప్రతిష్ట కుంబాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు పసుపు కుంకుమ అశ్వ గ్రంథాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా అమ్మవారికి పట్టు వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అంతేకాకుండా భక్తులకు రుచికరమైన అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కర్ రావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 26 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు



ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు, హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో ఉన్న వారి నివాసం నందు వారి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుమారుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని తెలియజేశారు.

## అత్యంత వైభవంగా మాతమ్మ అగ్నిగుండ ప్రవేశం



**నగరి ఏప్రిల్26 :**మండల కేంద్రమైన నింద్ర ఆదిఆంధ్రవాడలో వెలసియున్న మాతమ్మ దేవత అగ్నిగుండం ప్రవేశం వేడుకలు ఆదివారం అత్యంత అంగరంగ వైభవంగా జరిగింది ఉదయం భక్తులు అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు గత వారం రోజులుగా జరుగుతున్న మాతమ్మ తిరుణాల వేడుకలు ఆదివారం నాడు అగ్నిగుండ ప్రవేశంతో ముగిసింది సాయంత్రం అమ్మవారిని వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి బ్యాండ్ వాయిద్యాలతో అగ్ని గుండం ప్రవేశం వద్దకు తీసుకెళ్లి కంకణం ధరించిన భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి : ఎస్సీ వి నాయుడు

**శ్రీకాళహస్తి ఏప్రిల్ 26** తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం ఆదివారం తిరుపతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ వి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు, సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com